




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక






ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:216 ఆదివారం 28-9-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## టెక్నాలజీ మార్పును

# ఎవరూ ఆపలేరు





### - దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 4జీ..

**విజయవాడ ,సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్ :** విజయవాడలో శనివారం నాడు జరిగిన బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్వాంటం మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నారని గుర్తుచేశారు. అందులో భాగంగానే అమరావతిలో ఈ అత్యాధునిక కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బీఎస్ఎన్ఎల్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో ప్రతి పదేళ్లకు ఒకసారి కొత్త ఆవిష్కరణలు వస్తుంటాయని, టెక్నాలజీలో మార్పును ఎవరూ ఆపలేరని అన్నారు. బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభంతో ప్రభుత్వ రంగ సంస్థ సేవలు మరింత విస్తృతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ టెక్నాలజీని ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు. ఇక, వచ్చే ఏడాది జనవరి నాటికి అమరావతిలో రాష్ట్రంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో భద్రతా పరమైన అంశాలకు క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థలు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

## బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ స్టాక్..

**(ఒడిశా నుంచి)**
అంతర్జాతీయ టెలికాం విపణిలోని ప్రతిష్టాత్మక లీగ్‌లోకి ఇండియా ప్రవేశించింది. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ స్టాక్‌ను శనివారం నాడు ప్రధాని మోదీ ఆవిష్కరించారు. టెలికాం రంగంలో ప్రపంచ తయారీ కేంద్రంగా భారత్ ఎదిగిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుత ఒడిశా పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి సుమారు రూ.60,000 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు వీటిలో ముఖ్యమయినది స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన బీఎస్ఎన్ఎల్ 4జీ స్టాక్ ఆవిష్కరణ . దాదాపు రూ. 37,000 కోట్ల వ్యయంతో దేశవ్యాప్తంగా నిర్మించిన 97,500కు పైగా 4జీ మొబైల్ టవర్లను ఆయన జాతికి అంకితం చేశారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన ఈ టవర్లు మారుమూల, సరిహద్దు, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లోని 2.2 కోట్ల మంది భారతీయులకు మెరుగైన కనెక్టివిటీని అందిస్తాయి. ఈ నెట్‌వర్క్ క్లౌడ్ ఆధారితమైనదని, భవిష్యత్తులో 5జీకి



సులభంగా అప్‌గ్రేడ్ చేయవచ్చని అధికారులు తెలిపారుఈ ఆవిష్కరణతో.. టెలికాం పరికరాలను తయారు చేసే డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాల సరసన భారతదేశం నిలిచింది ఈ టవర్లు పూర్తిగా సౌరశక్తితో నడుస్తాయి. వీటిని భారతదేశంలోని అతిపెద్ద గ్రీన్ టెలికాం సర్వీస్‌గా పిలుస్తున్నారు. కాగా, ప్రస్తుత ఒడిశా పర్యటనలో ప్రధాని మోదీ ఆ రాష్ట్రానికి పలు అభివృద్ధి పథకాలను

## సిఎం అసహనం, ఆగ్రహం ..!

**అమరావతి సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్ :** ఏపీ శాసనసభలో అధికార పక్ష ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కొందరు ఎమ్మెల్యేలు శాసనసభ వేదికగా వ్యక్తిగత అంశాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా వ్యవహరించడంపై సిఎం స్పందించారు. శుక్రవారం నాడు సాయంత్రం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత కొంత మంది ఎమ్మెల్యేలు సిఎం ని కలిసి తమ అభిప్రాయాలు వెల్లడించగా, వారిలో కూన రవికుమార్, బొజ్జల సుధీర్ రెడ్డిలకు ఆయన సున్నితంగా క్లాస్ తీసుకున్నారు."అసెంబ్లీలో ఏమి మాట్లాడాలో తెలియదా? ఇలా మాట్లాడటం పార్టీకి నష్టదాయకం. మీరు అధికార పార్టీ సభ్యులై ఉండి ప్రతిపక్ష సభ్యులుగా వ్యవహరించడం ఏమిటి?" అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గురువారం శాంతిభద్రతలపై జరిగిన చర్చలో సుధీర్ రెడ్డి తదితరులు వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం చంద్రబాబును తీవ్ర అసహనానికి గురిచేసింది. "ఒక సీఐ బదిలీ కోసం సభలో మాట్లాడటమా? ఇదేమైనా పార్టీ సమావేశమా? ఇది ప్రజాసంభాషణ వేదిక. పార్టీకి నష్టం కలిగించే వ్యాఖ్యలు అసెంబ్లీలో తగవు," అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించినట్లు సమాచారం. సభలో ఎవరు ఏమి మాట్లాడుతున్నారో తనకు తెలుసునని ఆయన హెచ్చరించారు. అదే సమయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను ఉద్దేశించి "పార్టీ నాయకుల ప్రవర్తనపై మీరు బాధ్యత తీసుకోవాలి. నియంత్రణ లేకుండా మాట్లాడితే పార్టీకి మచ్చ" అని గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వంపై



ప్రజలకు విశ్వాసం ఉన్నప్పటికీ, తాము తప్పులు చేస్తే ప్రతిపక్షానికి మళ్లీ అవకాశం ఇచ్చినట్లవుతుందని సీఎం హెచ్చరించారు."ప్రతిపక్షం లేకపోయినా, మీరు ప్రతిపక్షం కన్నా తీవ్రంగా మాట్లాడుతున్నారు. నేను రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి రోజుకు 15 గంటలపాటు కృషి చేస్తున్నాను. మీరు బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ఎలా?" అని ఆయన ప్రశ్నించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఆలస్యంగా రావడం, మధ్యాహ్నం వెళ్లిపోవడం వంటి చర్యలపై కూడా చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎమ్మెల్యేలు సభకు ఐదు నిమిషాల ముందే హాజరుకావాలి. సభ ముగిసే వరకు అక్కడే ఉండాలి. సభ ఒక దేవాలయం. సభ్యులంతా క్రమశిక్షణతో ఉండాలి," అని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశాలపై టీడీపీ శాసనసభాపక్షం సభ్యులకు గట్టి సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని భావించినప్పటికీ, శనివారం అసెంబ్లీ కొనసాగుతుండడం, ఇతర కార్యక్రమాల వల్ల ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు.

## కృష్ణా,గోదావరికి వరద..



**అమరావతి సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్ :** ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న అత్యాదిక వర్షాల కారణంగా ఆంధ్రప్రదేశ్ లో కృష్ణా, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. 2 నదుల్లోనూ వరద ప్రవాహం పోటెత్తడంతో ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీలు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరువవుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.
గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఇప్పటికే 44.9 అడుగులకు చేరింది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద పరిస్థితిని అధికారులు నిశితంగా గమనిస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీలోకి 9.88 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అదే స్థాయిలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ ప్రవాహం 11 నుంచి 12 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు కృష్ణానది కూడా పరవళ్లు తొక్కుతోంది. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద 3.74 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో నమోదవుతోంది. రాబోయే గంటల్లో ఇది 4.5 నుంచి 5 లక్షల క్యూసెక్కులకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లోనూ అధికారులు అప్రమత్తత ప్రకటించారు.ఈ సమయంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. నదీ పరివాహక, లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలను దాటే ప్రయత్నం చేయవద్దని స్పష్టం చేశారు. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైతే కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 ను సంప్రదించాలని తెలిపారు

## కనెక్టివిటీ తోనే అభివృద్ధి

### -కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు


2లో

## ఎనిమిది జాయింట్ కమిటీల తొలి సమావేశం

**అమరావతి సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్ :** అసెంబ్లీ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శనివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు , ఎనిమిది జాయింట్ కమిటీల తొలి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు


2లో

## కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి అనిత



**విజయవాడ,, సెప్టెంబర్ 27:లక్ష్యంన్యూస్ :** శరన్నవరాత్రులు సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను మంత్రి సమీక్షించారు. క్యూలైన్ల ఏర్పాట్లు, త్రాగునీటి సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి, భద్రతా ఏర్పాట్లు మరియు ఇతర సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులు ఆదేశించారు

## అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో ఐఐటీ నీట్ శిక్షణా తరగతులు

**విజయవాడ,, సెప్టెంబర్ 27:లక్ష్యంన్యూస్ :** అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్ల సిబ్బందికి శిక్షణా తరగతులను మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రారంభించారు. గురుకుల విద్యార్థులకు ఉచిత ఐఐటీ, నీట్ కోచింగ్ కు నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థల సహకారంతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఎంపీసీ విద్యార్థి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్, బైపీసీ విద్యార్థి ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్ కావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. పేద పిల్లలు మట్టిలో మాణిక్యాలు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారనీ చెప్పారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. మీరంతా ఆ లక్ష్య సాధనకు అనుగుణంగా కృషి





## ఏపీ పర్యటనకు ప్రధాని ..!

**అమరావతి సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఏపీ లో పర్యటించనున్నారు. అక్టోబర్ 16వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటిస్తారు. మొదట ఆయన శ్రీశైలం క్షేత్రానికి వెళ్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం కర్నూలులో సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లతో కలిసి రోడ్‌షో నిర్వహిస్తారు. జీఎస్టీ సంస్కరణల అంశంపై కూటమి నేతలు 3 కలిసి ఈ భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఈ వివరాలను మంత్రి నారా లోకేశ్.. శాసనమండలి లాబీలో ఇతర మంత్రులు, ఎమ్మెల్సీలతో మాట్లాడుతూ ప్రస్తావించినట్లు సమాచారం. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

### ఆర్ఎస్ఎస్ వాదిగా

## చంద్రబాబు అవతారం ఎత్తారు



### - దళితవాడల్లో 5000 గుళ్ల నిర్మాణం ఏంటంటూ కాంగ్రెస్ ఫైర్

**అమరావతి సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్ :** రాష్ట్రంలోని దళితవాడల్లో టీటీడీ నిధులతో 5,000 ఆలయాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఏంటని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిఎం చంద్రబాబు పూర్తిగా ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అనుసరిస్తున్నారని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, చంద్రబాబు పూర్తిగా బీజేపీ వ్యక్తిగా, ఆర్ఎస్ఎస్ వాదిగా మారిపోయారని విమర్శించారు. భారత రాజ్యాంగానికి బదులుగా రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని చూస్తున్నారని, లౌకిక రాష్ట్రంలో ఒక మతానికే పెద్దపీట వేయడం సరికాదని అన్నారు. తిరుపతిలో సిఎం చేసిన ఈ ప్రకటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆమె స్పష్టం చేశారు."దళితవాడల్లో 5,000 గుళ్ళు నిర్మించాలని అసలు ఎవరు అడిగారు?" అని షర్మిల ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. టీటీడీ దగ్గర నిధులు అధికంగా ఉంటే, వాటిని దళితుల అభివృద్ధికి ఎందుకు ఉపయోగించరని నిలదీశారు. రాష్ట్రంలోని మహిళా సంక్షేమ హాస్టళ్లలో వసతుల కొరతపై ఇటీవల హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ఆమె గుర్తుచేశారు. గుళ్ల నిర్మాణానికి బదులుగా ఆ నిధులతో హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు, దళిత కాలనీల్లో పారిశుద్ధ్యం వంటి కనీస వసతులు మెరుగుపరచాలని ఆమె ప్రభుత్వానికి సూచించారు. ఈ ఆలయాలను నిర్మిస్తే, వాటిలో పూజారులుగా బ్రాహ్మణులను నియమిస్తారా లేక దళితులకే ఆ అవకాశం కల్పిస్తారా అని చంద్రబాబును స్పష్టం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దళితులపై నిజంగా ప్రేమ ఉంటే, వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఇటీవల ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ అభ్యర్థికి మద్దతివ్వడంతోనే చంద్రబాబు బీజేపీలో చేరిపోయారనే విషయం స్పష్టమైందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే 5000 గుడుల నిర్మాణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆ నిధులను దళితవాడల సమగ్రాభివృద్ధికి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున తాము డిమాండ్ చేస్తున్నట్లు షర్మిల తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 28-9-2025

# సంపాదకీయం

## లేహ్ లో ఏం జరుగుతోంది..

లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు."ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు" అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది."సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు 'ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు' అన్నారు."ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు" అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, "ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు" అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు."తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు""చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం" అని జనరల్ హుడా వివరించారు."లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం" అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే."మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్ధాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి. ఇక్కడ ఎటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవు. అంతా ఏకపక్షం, అవినీతి ఉంటాయి..లద్దాఖ్ ఆందోళనలను ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతే, వాటి ప్రభావం కశ్మీర్‌పై కూడా పడుతుందని రాహుల్ పండిత అన్నారు."దేశ అంతర్గత, బాహ్య భద్రతలకు లద్దాఖ్ చాలా కీలకం. ఇక్కడ జరిగే పరిణామాలను కశ్మీర్ యువకులు చాలా శ్రద్ధగా చూస్తుంటారని నేను అనుకుంటున్నా. కశ్మీర్ ప్రజలు రాజకీయంగా చాలా చురుకుగా ఉంటారు. 2019లో కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అయిన తర్వాత కశ్మీర్‌లో నిరసనలు జరుగలేదు. వారిలో కోపం అలాగే ఉండొచ్చు. అందుకే లద్దాఖ్ నిరసన ప్రదర్శనల ప్రభావం కశ్మీర్‌పై కూడా పడొచ్చు" అని రాహుల్ వివరించారు.జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడాన్ని సోనమ్ వాంగ్‌చుక్ కూడా సమర్థిస్తున్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది కాబట్టి దాన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట్లో లద్దాక్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ ఇవ్వాలని కోరుకుందని, కానీ ఆ తర్వాత పారిశ్రామిక లాబీ ఒత్తిడి రావడంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుందని సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. ఇప్పుడు ఇక్కడ కార్పొరేట్ సంస్థలకు భూమి లభిస్తోందని వాంగ్‌చుక్ ఆరోపించారులేహ్‌లో హృదయాన్ని కలిచివేసే ఘటనలు జరిగాయని, ఇవన్నీ స్వచ్ఛందంగా జరిగినవి కావని, వీటన్నింటి వెనుక ఒక కుట్ర ఉందని లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా అన్నారు."ఇక్కడి వాతావరణాన్ని చెడగొట్టే వారిని మేం వదిలిపెట్టం" అని హెచ్చరించారు.లద్దాఖ్‌లో 1989 ఆగస్టు 27న ఒక పెద్ద హింస జరిగిందని, అప్పుడు కేంద్ర పాలిత ప్రాంతం హోదాను డిమాండ్ చేస్తూ నిరసనలు జరిగిన సమయంలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించారని ఆయన గుర్తు చేశారు."లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ కోసం డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహారదీక్ష ప్రారంభించారు. లేహ్, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్‌తో చర్చలు జరుపుతున్నాం. ఈ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిల్లో కొన్ని చక్కటి ఫలితాలు కూడా వచ్చాయి" అని తెలిపింది.

## ఆయుర్వేదిక పితామహుడు శ్రీ ధన్వంతరి జయంతిని ప్రభుత్వం నిర్వహించాలి

### – నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్**
ఆయుర్వేదిక పితామహులు శ్రీ ధన్వంతరి జయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహించటానికి ప్రభుత్వం జీవో విడుదల చేయాలని బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్ సవిత ను ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు స్వయంగా కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేయటమైనది. నాయీబ్రాహ్మణ బార్బర్ షాపులకు నేటి కూటమి ప్రభుత్వం 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇచ్చేందుకు జీవో 69 విడుదల చేసిందని ఆ జి ఓ నాయీబ్రాహ్మణ బార్బర్ షాపుల వారికి అమలు చేయించాలని నాయీబ్రాహ్మణులను కులం పేరుతో మంగళోడా మంగళది అని దూషించరాదని సామెతల పేరుతో బొచ్చు గొరిగేవాడా,పనిలేని మంగలి పిల్లి తల గొరిగేవాడనే పదాలు వాడకూడదు అని జీవో నెంబర్ 50 ఉన్నప్పటికీ ఆ జీవో అమలుకు నోచుకోవటం లేదు అని నాయీ బ్రాహ్మణులకు ఉన్న ప్రభుత్వ జీవోలను అమలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్ సవిత ని కోరడమైనది మంత్రి స్పందిస్తూ శ్రీ ధన్వంతరి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించటానికి తప్పకుండా జీవో ఇప్పిస్తామని నాయీ బ్రాహ్మణులకు ఉన్న జీవోలని అమలు చేయిస్తామని హామీ ఇవ్వడం అయినది.

# కనెక్టివిటీ తోనే అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి )



**శ్రీకాకుళం సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్ :**
ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించిన బెర్హంపూర్ – సూరత్ (ఉద్నా) అమృత్ భారత్ రైలును శనివారం శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఆమదాలవలస రైల్వే స్టేషన్ కు చేరుకున్న కేంద్ర మంత్రికి రైల్వే డి.ఆర్.ఎం లలిత్ బొహ్రా, రైల్వే అధికారులు, స్థానిక కూటమి నాయకులు స్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. రైల్వే వ్యవస్థ సాధించిన అభివృద్ధిని డీ.ఆర్.ఏం, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వేదిక పై నుండి వివరించారు. అనంతరం మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ అమృత్ భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమ ప్రాధాన్యత తెలిసి హుటాహుటిన బయలుదేరి ఇక్కడి కార్యక్రమంలో హాజరయ్యారని అన్నారు. ఇదే రోజున ఓ ప్రతిష్టాత్మక సభలో పాల్గొనే అవకాశం, కేరళలో మరో ఆహ్వానం ఉన్నా ఆమదాలవలస పై ఉన్న ఇష్టంతో ఇక్కడ హాజరయ్యానని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అభివృద్ధి జరగాలి అంటే ఆ ప్రాంతానికి కనెక్టివిటీ విశేషంగా ఉండాలని.. రైలు, రోడ్డు, జల రవాణా సదుపాయం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతూ ఉన్నాయని అన్నారు. అతి త్వరలో శ్రీకాకుళం కూడా ఆ కోవలోకే చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అమృత్ భారత్ రైలు.. దేశ రైల్వే రూపురేఖలు మార్చిందని అన్న రామ్మోహన్ నాయుడు.. శ్రీకాకుళం, పలాస లో రెండు హాల్ట్ లు ఇచ్చినట్టు తెలిపారు. ఇందుకు ప్రత్యేకంగా ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. గతంలో వందే భారత్ కూడా మూడు స్టాపులతో జిల్లాకు విశేషంగా ఉపయోగపడింది అని గుర్తు చేశారు. వందే భారత్ ప్రారంభించిన రోజునే జిల్లాకు అమృత్ భారత్ పై హామీ లభించిందని అన్నారు. విమానాల్లో ఉండే సదుపాయాలు అమృత్ భారత్ రైళ్లలో ఉన్నాయని స్పష్టం చేశారు. బెర్హంపూర్, ఉద్నా అమృత్ భారత్ ద్వారా శ్రీకాకుళం లో రైతులకు, వ్యాపారస్థులకు, మహిళలకు విశేషంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రైలు కీలక నగరాలను కలుపుతూ వెళ్లడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ పదేళ్లలో జిల్లాలోని పదిహేడు రైల్వే స్టేషన్ లలో విశేషమైన అభివృద్ధి సాధించామని, శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ కూడా వృద్ధిలోకి తీసుకొచ్చామని అన్నారు. స్టేషన్లో. ప్లాట్ ఫామ్ సమస్యను కూడా పరిష్కరించామని అన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల లిస్టులో శ్రీకాకుళం కూడా ఉండటం.. ఈ స్టేషన్ కూడా త్వరలో కొత్త రూపు సంతరించుకుంటుందని అన్నారు.ఇంకోవైపు ఆమదాలవలస అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రవన్న విశేషంగా కృషి చేస్తున్నారని సంబోధించిన రామ్మోహన్ నాయుడు.. ఆమదాలవలస అభివృద్ధి ఆలోచనలను వివరించారు. చింతాడ నుండి ఆమదాలవలస కి కలిపే విధంగా వంద అడుగుల రహదారి ను నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. డైనమిక్ లీడర్ ఆమదాలవలస ఆముదాలవలస లో ఉన్నారని.. అవగాహనతో, మంచి ఆలోచనతో ఉన్న లీడర్ కూన రవికుమార్ అని స్పష్టం చేశారు. రైల్వే బోర్డు పై జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూనే ఉన్నామని, శ్రీకాకుళం నుండి రెండు రైళ్లు బయల్దేరే విధంగా ప్రణాళికలు రచిస్తూ ఉన్నామని అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇక్కడి నుండి హైదరాబాద్, తిరుపతి నగరాలను కలిపే విధంగా రైళ్లు తీసుకురావాలని నా ఆలోచన అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. చేసి తీరుతామన్న ధీమాను వ్యక్తం చేశారు.జిల్లాలో నౌపాడ, పలాస, ఇచ్చాపురం, శ్రీకాకుళం రోడ్ స్టేషన్ లను అమృత్ భారత్ పథకం క్రిందికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇంతటి వృద్ధికి ప్రధాని మోదీ కారణం అని, ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదగడంలో మోదీ పాత్ర కీలకమైనది అని అన్నారు. ఈ పదకొండేళ్ల లో కీలక సంస్కరణలతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్నారని, వారి కృషికి కృతజ్ఞతలు తెలిపారు. అమృత్ భారత్ రైలు అందరూ ప్రమోట్ చెయ్యాలని పిలుపునిచ్చారు.అనంతరం అమృత్ భారత్ రైలును బోగీల్లో ఎక్కి పరిశీలించారు. రైలులో ప్రయాణిస్తున్న విద్యార్థులతో ముచ్చటించారు. రైలు ప్రత్యేకతలు అడిగి తెలుసుకున్నారు.

# ఎనిమిది జాయింట్ కమిటీల తొలి సమావేశాం

(మొదటిపేజీ తరువాయి )



మాట్లాడుతూ, ఈ కమిటీలు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు జిల్లాలలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని చర్చించి పరిష్కార మార్గాలను సూచించాలని చెప్పారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటనలు చేపట్టాలని తెలిపారు. ఈ కమిటీ వ్యవస్థ అనేది చట్టసభలకు ఒక ఆయువుపట్టు లాంటిది. సభాసమావేశాలు సంవత్సరం పొడవునా జరపటం సాధ్యం కాని పని. ఈ కమిటీలు సభ పని బారాన్ని పంచుకుంటాయి. సంవత్సరం పొడవునా పనిచేస్తాయి. ఈ కమిటీలన్నీ శాసనసభ మరియు మండలి లోని ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబిస్తూ ప్రభుత్వ పాలనను సమీక్షించి ప్రజలకు న్యాయం జరిగేలా చేయడంలో కీలకంగా ఉంటాయని అన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు వంటి వర్గాల సంక్షేమానికి మనం తీసుకొనే చర్యలు నైతిక బాధ్యత మాత్రమే కాదు రాజ్యాంగబద్ధమైన విధి అని పేర్కొన్నారు. అదేవిధంగా వెనుకబడిన, అసూచిత, మైనారిటీ వర్గాల అభివృద్ధి లో మరియు వీరి సమస్యలు పరిస్కారించటంలో ఈ కమిటీల ప్రాధాన్యత అపారమైనదని అన్నారు. కమిటీల ఏర్పాటుతో ప్రజల సమస్యలు మరింత సమర్థవంతంగా చర్చించబడతాయని, ప్రజాస్వామ్య స్థిరత్వానికి తోడ్పడతాయని స్పీకర్ అన్నారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

# వ్యాపారస్తులతో నూతన జీఎస్టీ పై మాటామంతి





**గుంటూరు సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్ )::**
భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ వ్యాపారస్తులతో నూతన జీఎస్టీ పై మాటామంతి కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 విధానం వల్ల కలిగే ప్రయోజనాలపై లక్ష్మీపురం లోని హీరో షోరూం, ఆప్కో వస్త్రాలయం, ఖాదీ బండార్ షాపులను సందర్శించి వారితో మాట్లాడటం జరిగింది.అనంతరం భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూప్రపంచంలో ఇతర దేశాల్లో పెట్రోల్, సహా నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి కానీ మన దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో జీఎస్టీ లో మార్పులు చేయడంతో నిత్యావసర ధరలు బాగా తగ్గాయిదసరా, దీపావళి పండుగలు ముందుగానే వచ్చినట్టుంది వినియోగదారులు చెప్తున్నారుఆటోమొబైల్, ఎలక్ట్రానిక్, వస్త్ర, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయిధరలు బాగా తగ్గడంతో కొనుగోళు బాగా పెరిగాయని వ్యాపారులుసంతోషం వ్యక్తం చేస్తున్నారు జీవిత బీమా, ఆరోగ్య బీమా కు సంబంధించి %+టూ% సున్నా శాతం విధించడం పట్ల వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తున్నారుప్రస్తుతం ప్రపంచంలో భారత్ నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదిగేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారుఆత్మ నిర్భర భారత్, స్వదేశీ భారత్ పేరిట మన ఉత్పత్తులు కేంద్ర ప్రభుత్వం కోట్లాదిమందికి చేరువ చేస్తుందిశాస్త్ర, సాంకేతిక రంగాలలోనూ భారత్ ను ముందు వరుసలో నిలిపేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు అని అన్నారు.మనమందరం స్వదేశీ వస్తువులు వాడుతూ లోకల్ బ్రాండ్స్ ని ఆదరించాలని అన్నారు.ఈలోకల్ బ్రాండ్స్ వాడటం వలన ఉత్పత్తి పెరిగి వ్యాపార సామర్థ్యం పెరగటం వల్ల ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ద్వారా మోడీ గారు మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా అనే నినాదంతో పనిచేస్తున్నారని దానికి తగ్గట్టుగా మనము మోడీ గారికి సపోర్ట్ గా నిలబడాలని అన్నారుగుంటూరలోని లక్ష్మీపురం నందు గల ప్రముఖ సంస్థ హీరో బైక్ షోరూంను సందర్శించడం జరిగింది. యాజమాన్యం తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం %+టూ% స్లాబులు తగ్గించడం వలన బండ్లు ఏ విధంగా అమ్ముడు అవుతున్నాయని వారిని అడగిన ప్రశ్నకు షోరూమ్ యాజమాన్యం ఈ జివిస్టి రేటు తగ్గించడం వల్ల ఇంతకుముందు ఉన్న రేట్లు కంటే రేట్లు తగ్గించడం జరిగింది దీనివల్ల ఇప్పుడు ఎక్కువగా అమ్ముడ వుతున్నాయని అన్నారు చాలామంది వినియోగదారులకి బండ్లు అందించలేకపోతున్నాము అని అన్నారు.అధిక సంఖ్యలో మేము బండ్లు ఆర్డర్ పెట్టామని అన్నారు. ఈ సందర్భంగా వారు జివిస్టి స్లాబులు తగ్గటం వలన ఉత్పత్తి పెరగటం వల్ల డిమాండ్ పెరిగిందని దీనివల్ల ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు.అనంతరం నరేంద్ర మోడీ గారు పిలుపుమేరకు చేనేత వస్త్రాలు ధరించాలని అందరూ చేనేత దుస్తుల్ని వాడాలని తద్వారా లోకల్ బ్రాండ్స్ అభివృద్ధిలోకి రావడం వల్ల ఉత్పత్తి పెరిగి ఇంకా ఎక్కువమందికి వ్యాపార అవకాశాలు పెరగటం వల్ల మన స్వదేశీ వస్తువును ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారుఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, భీమినేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, కొత్తూరి వెంకట సుబ్బారావు, డాక్టర్ టీవీ రావు, పునుగుల రవిశంకర్, చరక కుమార్ గౌడ్, వై.వి సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మంత్రి సుగుణ, కత్తి మేరీసరోజినీ జిల్లా కార్యదర్శులు దానబోయిన శివయ్య, నారదాసు విరమణింద్ర, క్రిష్టిపాటి నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు పెసల వెంకటేష్ యాదవ్, బెహరా గాయత్రి, నాగ మల్లీశ్వరి, లంక రవి, గాలేటి బాబు, కంచర్ల రాజేష్, తంగా లక్ష్మణ్ రావు, నాయకులు పాండురంగ విట్టల్, ధారా అంబేద్కర్, నడ్డి నాగమల్లేశ్వరి, తుల్లిమిల్లి శ్రీను, తాడువాయి రామకృష్ణ, నరేంద్ర షా, రాచుమల్లు భాస్కర్, తుంగ యశ్వంత్, దుర్గా ప్రసాద్, కామేపల్లి వెంకటేశ్వర్లు, కొర్రా శ్రీనునాయక్, షేక్ సాంబశివరావు, దుర్గా భవాని, ఆవుల రాము, ప్రతాప్ ప్రసాద్, రామచంద్ర రావు, రాజేష్ నాయుడు, కారంశెట్టి రమేష్, జంధ్యాల సాయి, మాచిరాజు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

ఆదివారం 28-9-2025

## జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

# కొల్లిపర లంక గ్రామాల పర్యటన

**సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్)** మండలంలోని లంక గ్రామాలను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సందర్శించి ప్రజలను వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదిలో ఈతకి, వేటకి వెళ్ళవద్దు, దుస్తులు ఉతకరాదని హెచ్చరించారు. లంకలలో పంట పొలాల్లోనీ పంటలను పరిశీలించటానికి వెళుతున్నారు, వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున లంక గ్రామాలలో పొలాల్లోకి వెళ్ళవద్దు అని హెచ్చరిస్తూ, పంటల పరిస్థితి అడిగి తెలుసుకుని నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వదిలారు అని తెలిపారు. అలాగే పారిశుధ్యం పాటించి వ్యాదులను నివారించాలని , అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు తగు జాగ్రత్తలు గురించి వివరించమని కలక్టర్ అధికారులను ఆదేశించారు.





## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ గాలిగోపుర, శిఖర ప్రతిష్టా బ్రోచర్ ఆవిష్కరణ

**తెనాలిసెప్టెంబర్27(లక్ష్యంన్యూస్)** స్థానిక నాజరుపేటలోని శ్రీ లక్ష్మీనారసింహా స్వామి వారి దేవాలయములో తూర్పు వైపున నూతనముగా నిర్మాణము చేయబడిన గాలి గోపుర మరియు శిఖర ప్రతిష్టా కార్యక్రమ పోస్టర్ ను స్వామి భక్తులైన శ్రీ సూర్యా శిల్పశాల అధివేత కాటూరి వెంకటేశ్వరరావు. జనార్ధనా జూయలర్స్ అధినేత అధినేత కొత్తమాసు బ్రమరానంద్, తెనాలి డిజిటల్స్ అధినేత, ప్రసాద్ తెనాలి మార్కెట్ యార్డు నూతన చైర్మెన్ రుద్రుల తోట దుర్గాప్రసాద్, రాయల్ జూయలర్స్ అధినేత ప్రదీప్ కుమార్, యలమంచిలి గాంధీప్రసాద్, నవోదయ కాలేజిమరియు స్కూల్స్ అధినేత చదలవాడ బుచ్చయ్యచౌదరి, నారిశెట్టి బాలసుబ్రమణ్యం ,ఆలయ అర్చకులు రవిస్వామి తదితరులు ఆవిష్కరించా



రు. ఈకార్యక్రమము ఆలయ చైర్మెన్ కె.చంద్రశేఖర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలు

**తెనాలి సెప్టెంబర్27(లక్ష్యంన్యూస్)** భారత స్వాతంత్ర సమరయోధుడు ప్రఖ్యాత ఉద్యమకారుడు భగత్ సింగ్118వ జయంతిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక శివాజీ చౌక్ నందుగల భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గండు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు మద్దినేని కిరణ్ బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం, యువత కోసం భగత్ సింగ్ ఎన్నో పోరాటాలు చేశారని, స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. ఈనాటి యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకొని సమస్యల పట్ల పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యార్థులను ఇబ్బంది పెడుతుందని మరొకసారి గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో 117, 118 జి ఓ లను అధికారంలో రాగానే వంద రోజుల్లో రద్దు చేస్తామని చెప్పి 18 నెలలు పూర్తవుతున్న కూడా మాట నిలబెట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. ఈరోజు మెడికల్ కాలేజీల విషయంలో కూటమి ప్రభుత్వం పి పి పి



విధానాన్ని తీసుకొచ్చారని దీన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ సంస్థలకు ధారదత్తం చేయటం వలన మెరిట్ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందనీ మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించి రాష్ట్రాన్ని మంచి మార్గంలో నడిపించవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వ చేతుల్లో ఉందని మరొకసారి గుర్తు చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించకపోతే పెద్ద ఎత్తు ఉద్యమాలకు వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు చెరుకుమల్లి సింగారావు, కృష్ణ మాస్టర్, తుంగ బాలస్వామి, ఏఐఎస్ఎఫ్ తెనాలి కార్యదర్శి చెన్నూరి సాయి, సహాయ కార్యదర్శి కోట్లు, ఏఐఎస్ఎఫ్ నాయకులు చెన్నూరి తేజ, వివేక్, కావేటి యశ్వంత్, చేన్నంశెట్టి మనీ, మద్దినేని భాను,పాశం చక్రి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తల ప్రతిఒక్క సమస్యను డిజిటల్ బుక్ లో నమోదు చేయండి





డిజిటల్ బుక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ భార్గవరెడ్డి..

### డాక్టర్ భార్గవరెడ్డి

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 27(లక్ష్యం న్యూస్):** నరసరావుపేటలోని పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన డిజిటల్ బుక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి... ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ.... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను, బాధలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచవచ్చు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేస్తే రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ట్రాన్సఫర్ అయినా, రిటైర్డ్ అయినా సరే వదిలే ప్రసక్తి లేకుండా న్యాయపరంగా శిక్షించే విధంగా జగనన్న చర్యలు తీసుకోవటానికి ఈ డిజిటల్ బుక్ ఎంతగానో దోహదపడుతుందని, కూటమి నాయకుల అన్యాయాలకు, అక్రమాలకు గురైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఆవేదన ఈ డిజిటల్ బుక్ ద్వారా జగనన్నకు చేరుతుందని, ఇది జగనన్న మనకు ఇచ్చిన ఒక రక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర రావు, సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలికుడు పడాల శివారెడ్డి మరియు రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,పట్టణ, మండల, గ్రామ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన గూడూరు - మన సునీల్

విజయవాడ :- రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలసి నియోజకవర్గం నందున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లిన శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ గారు.గత మన ప్రభుత్వం హయాంలో మీరు గూడూరు పట్టణం నందు మంజూరు చేసిన పంబలేరు బ్రిడ్జ్ ను గత YCP ప్రభుత్వం 5 సంవత్సరాలలో ఒక్క పని కూడా అందులో చేయకుండా అసంపూర్తిగా వదిలేసింది. 9 కోట్ల నిధులు మంజూరు చేసి బ్రిడ్జ్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గూడూరు 1వ పట్టణం మరియు 2వ పట్టణం కలుపుతూ ఏర్పాటు చేసిన ROB ( ఫ్లై ఓవర్)ను త్వరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకునే అధికారులకు తెలిపి, ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేలా చేయాలనీ కోరారు. నియోజకవర్గం లోని వాకాడు నందు నిర్మించిన స్వర్ణముఖి బ్యారేజ్ కింద వాకాడు మరియు కోట మండలాల లోని సాగు మరియు త్రాగు నీటి అవసరాల కొరకు కండలేరు డ్యామ్ నుండి 2 TMC ల నీటిని విడుదల చేయించేలా అదుకారులకు తెలిపి వాకాడు మరియు కోట మండలాల ప్రజలకు త్రాగు మరియు సాగు నీరు అందించాలని కోరారు.ఌకండలేరు జలాశయం- సత్య సాయి గంగ(SSG) 7th బ్రాంచ్ నుండి ప్రారంభమై 15L మేజర్ కాలువ నుండి 13 కి.మి పొడవుతో గూడూరు నియోజకవర్గం లో సాగు నీరు అందించే నిలిచిపోయిన యల్లసిరి కాలువ పనులను పూర్తి చేయించిన యెడల సుమారు 4818 ఎకరాల ఆయకట్టు సాగు లోకి వచ్చును. కావున ఆ పనులును కూడా పూర్తి చేయించేలా అధికారులకు తెలపాలని ముఖ్యమంత్రి వర్యులను కోరారు.



## కిమ్స్ శిఖర హాస్పిటల్స్ ఆధ్వర్యంలోగుండె జబ్బుల అవగాహన ర్యాలీప్రారంభించిన హీరోయిన్ శివాని




**గుంటూరు సెప్టెంబర్ 27 లక్ష్యం ప్రతినిది** గుండె జబ్బుల భారిన పడకుండా ప్రతి ఒక్కరూ అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని సినీ హీరోయిన్ శివానికిమ్స్ సేకర హాస్పటల్ కార్డియాలజీ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ నాగశ్రీ హరిత పిలుపునిచ్చారువరల్డ్ హార్ట్ డే సందర్భంగా. శనివారం కాకాని రోడ్డు కిమ్స్ శిఖర హాస్పిటల్ ఆధ్వర్యంలో, అలాగే సిమ్స్ ఆధ్వర్యంలో గుండె జబ్బుల పై అవగాహన ర్యాలీ సాగింది. హాస్పిటల్ వద్ద ర్యాలీని హీరోయిన్ శివాని ఆరంభించారు. ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే కిమ్స్ వైద్యులు, వైద్య సిబ్బంది , విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు సిమ్స్ మరియు శిఖర వైద్యులు, పరిపాలన ముఖ్యులతో కలిసి శివాని,డాక్టర్ నాగశ్రీ హరిత మాట్లాడారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా గుండె జబ్బుల కేసులు పెరిగాయి అన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు .ముఖ్యంగా నిత్యం వ్యాయామం చేయాలన్నారు. గుండెపోటు లక్షణాలు కల్పిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ముఖ్యంగా గుండె జబ్బులు పట్ల మహిళలు అవగాహనతో ఉండి, జబ్బుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. కిమ్స్ హాస్పిటల్లో గుండె జబ్బులకుఅధునాతన వైద్యం అందించడం పట్ల ఆమె వర్షం వ్యక్తం చేశారు.

## నగరంలో సినీనటి శివాని సందడి



**గుంటూరు సెప్టెంబర్ 27 లక్ష్యం ప్రతినిధి** తెలుగు సినీ హీరోయిన్ శివాని శనివారం నగరంలో హల్ చల్ చేశారు. ఓ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె అభిమానులను అలరించారు. ప్రత్యేకంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. విద్యార్థులు ప్రేక్షకుల ఆనందోత్సాహాలు, కోలహాలు మధ్య మాట్లాడారు, అభిమానులతో విద్యార్థులతో సెల్ఫీలు పంచుకున్నారు. షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆ తర్వాత చేతులెత్తి ఉత్సాహంగా ఉత్తేజంగా అందరిని అలరించారు .పలకరించారు. హాయ్, ఓయ్ అంటూ ప్రేక్షకులను పరవశింప చేశారు. సినీ రంగంలో తాను చేసిన చిత్రాలను వాటిల్లోని డైలాగులను వినిపించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. మరిన్ని సినిమాల్లో వైవిధ్యమైన పాత్రల్లో నటించి యువతను మెప్పిస్తానని హీరోయిన్ శివాని ప్రకటించారు.

## హిందూ ముస్లిం ఐక్యంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**గుంటూరు సెప్టెంబర్ 27 లక్ష్యం ప్రతినిధి** మత సామరస్యాన్ని, ఐక్యతను చాటి చెబుతూ, అమరావతి రోడ్డు ,అరండల్ పేట 18 19 కూడలి మధ్యన ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవ రాత్రోత్సవ మండపం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. ఇక్కడ గత 22వ తారీకు నుండి అమ్మవారి నవరాత్రి ఉత్సవ శోభ ఆరంభమైంది .వివిధ అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. శనివారం శ్రీ లలిత సుందరి దేవి అలంకరణలలో అమ్మవారు భక్తులను అలరించారు. ఉత్సవాల్లో కేవలం హిందువులు మాత్రమే పాల్గొంటూ ఉంటారు. కానీ ఇక్కడ హిందువులతో పాటు స్థానిక ముస్లింలు కూడా పూజల్లో ఐక్యమయ్యారు. మతసామరాస్యాన్ని, మానవత్వాన్ని చాటారు. తమ మధ్య కులమతాలు పట్టింపులు లేవని సమాజానికి ఆదర్శంగా,ఐక్యంగా ఉంటామని చెప్పారు. భవిష్యత్తులో కూడా అన్ని పండగలను అందరం కలిసి చేసుకుంటామని ఉత్సవ నిర్వాహకులు ఫిరోజ్, జోష్న, శకుంతలా దేవి తదితరులు ప్రకటించారు. మొత్తం ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. యావత్ భక్తులు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఫిరోజ్, జోత్స్న పిలుపునిచ్చారు.

## అంధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ..



**మంగళగిరి సెప్టెంబర్ 27 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** మంగళగిరి 28వ వార్డు గాంధీనగర్లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బూసి గోవిందరాజు, భూలక్ష్మి మనమరాలు చిఎం ధన్యత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం దివ్యాంగులు, అంధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా గ్రేటర్ విజయవాడ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యదర్శి రెవరెండ్ బేతపూడి రవికాంత్, ఎస్సీ ఎస్టీ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుమంచి రామారావు హాజరై దివ్యాంగులు, అంధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. గోవిందరాజు దంపతులు దివ్యాంగులకు, అంధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని తమ కుటుంబాలలో జరిగే శుభకార్యాల సందర్భంలో పేదలకు సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభువాణి, కరుణాకర్ దంపతులు, రెవరెండ్ బేతాళ రాజు, పాస్టరమ్మలు బీవీ సుశీల, జానీ లావణ్య, సెయింట్ ఫాల్స్ టౌన్ చర్చి పాస్టర్ కంభం వరప్రసాద్, పాస్టర్స్ నామా నవీన్, ఎం దయారత్నం, హైకోర్టు అడ్వకేట్ మాలపాటి కోటేశ్వరి, న్యాయవాది మాలపాటి సురేంద్ర, సంఘ సభ్యులు తోకల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ ఎల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు




**గుంటూరు సెప్టెంబర్ 27 లక్ష్యం ప్రతినిధి** సమాజంలో ఎందరో విద్యావంతులు మేధావులను తీర్చిదిద్దిన ఘనత ఏ ఎల్ బి ఈ డి కళాశాల దేనిని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం లాడ్జి సెంటర్లోని కళాశాలలో జరిగిన ప్లాటినం జూబ్లీ వేడుకలలో కేంద్ర మాజీ మంత్రిజెడి శీలం,విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయి తో పాటు ఏ ఈ ఎల్ సి ప్రముఖులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ ఎస్తేర్ సునీల్ తో పాటు ఆధ్యాపకులు విద్యారంగ ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.సమాజానికి ఉత్తమ విద్యను అందించే లక్ష్యంతో ఏ ఈ ఎల్ సి చర్చి యాజమాన్యం, నాడు లాడ్జి సెంటర్లో బీడీ కళాశాలను నెలకొల్పి ఉత్తమ గురువులను, సమాజానికి అందించేందుకు కృషి చేసిందని శీలంఅన్నారు. భవిష్యత్తులో ఉత్తమ ఉపాధ్యాయులను, ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉపాధ్యాయ విద్యను ఏ ఎల్ కళాశాల అందించాలని శీలంతో పాటు వక్తలు, అతిథులు ఆకాంక్షించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 28-9-2025

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ యాప్ ఆవిష్కరణ

- డిజిటల్ బుక్ యాప్ ద్వారా అన్యాయం జరిగిన ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు న్యాయం చేస్తాం
- మా పార్టీలో చేరే ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలకు మా పార్టీ సంబంధించిన కార్యకర్తల అనుమతి లేకుండా చేర్చుకునే ప్రసక్తే లేదు



**నరసరావుపేట సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్)::**
స్థానిక లింగంగుంట్లలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఈరోజు డిజిటల్ బుక్ యాప్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు విడుదల రజని, పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరి శంకర్రావు , సత్తెనపల్లి సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాతా అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ అనే యాప్ ని ఈనెల 24వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో లాంచ్ చేయడం జరిగింది. కూటమి నాయకులు మరియు కార్యకర్తల చేతిలో అన్యాయానికి గురి అయిన వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తల కు న్యాయం చేయడానికి డిజిటల్ బుక్ యాప్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ క్యూఆర్ కోడ్ ను మీ స్మార్ట్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకునీ మీ పేరు వివరాలు నమోదు చేసుకొని మీకు జరిగిన అన్యాయం ఫోటో లతో సహా కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి మీకు జరిగిన అన్యాయాన్నిగొడవలు కొట్లాటలు వేధింపులు మొత్తం వివరాలు నమోదు చేయండి ఈ డిజిటల్ యాప్ ద్వారా మీకు జరిగిన అన్యాయాన్ని మన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి తెలియజేయడం కోసం అవకాశం స్మార్ట్ ఫోన్ లేని వారి కోసం ల్యాండ్ లైన్ నెంబర్ ఇవ్వడం జరిగింది. ఈ ల్యాండ్ లైన్ నెంబర్ ద్వారా మీరు ఫోన్ చేసి ఆపరేటర్ కు మీకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసి వివరాలు నమోదు నమోదు చేయించండి. పల్నాడు జిల్లా లో మీరందరూ గమనిస్తే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈరోజు మళ్లీ స్టేషన్లో ఉన్నారు. ఆయనపై మరియు ఆయన తమ్ముడిపై అన్యాయంగా జంట హత్యల కేసులో ఇరికించడం జరిగింది కోర్టు కూడా చివాట్లు పెట్టడం జరిగింది . ఆఖరికి సుప్రీంకోర్టు వెళ్లి బెయిల్ తీసుకొచ్చుకొని వచ్చిన తర్వాత కూడా పోలీసులు నోటీసులు ఇచ్చి ఇవాళ స్టేషన్కు రమ్మన్నారు. మాజీ మంత్రివర్యులు విడుదల రజనీ మీద చిలకలూరిపేట నియోజకవర్గంలో సిఐ చేసిన దాడి అలాగే పెదకూరపాడు నియోజకవర్గంలో సామి రెడ్డి ,మాజీ మార్కెట్ చైర్మన్ అన్యాయంగా కార్లు అడ్డం పెట్టి రెండుసార్లు రెండు చేతులు మరియు కాళ్లు విరగొట్టడం జరిగింది .ఆరు ఆపరేషన్లు జరిగినా ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నాడు మా నరసరావుపేట నియోజకవర్గం లో చంద్రబాబు నాయుడు ని 420 అన్నందుకు నామీద కేసు పెట్టారు మరి అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని సైకో అన్నాడు కదా మరి ఆయన మీద ఏం కేసు పెట్టబోతున్నారు అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు బాలకృష్ణ మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారు ఇప్పటి వరకు ఆయన పై మీరు ఏ విధమైన చర్యలు తీసుకున్న దాఖలాలులేవు అసెంబ్లీ ఈరోజో రేపో క్లోజ్ అయిపోతుంది. మీరు బాలకృష్ణని సైకో అన్నందుకు బాలకృష్ణ మీద ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారు అన్నది ప్రజలకు తెలియజేయండి మరి దీనికేం కేసులు లేవా అని అడుగుతున్నాను సత్తెనపల్లి రెంటపాడు గ్రామానికి వెళితే 150 మంది మీద కేసులు పెట్టారు .గురజాల ,మాచర్ల నియోజకవర్గాల్లో మరియు వినుకొండ నియోజకవర్గంలో పల్నాడు జిల్లా మొత్తం కూడా కేసుల మయమై పోయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంత ఇబ్బంది పడుతున్నారో ,మాకు తెలుసు ఇవన్నీ కూడా అన్యాయంగా అక్రమంగా పెట్టిన కేసులని, సోషల్ మీడియాయాక్టివిస్ట్ మీద గంజాయి కేసు పెట్టారు, హైకోర్టుకూడా చివాట్లు పెట్టింది. మొత్తం సోషల్ మీడియా యాక్టివిటీల మీద 169 కేసులు పెట్టారు ఒక్క సుధారాణి మీద 29 కేసులు పెట్టారు. మీరు చేసిన అన్యాయాలు పోవు ఊరకనే పోవు తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారా గ్రామాల్లో ఎవరైతే ఇబ్బందులు పడుతున్నారో,జూలకల్లు మరియు పిడుగురాళ్ల నియోజకవర్గ మూలలో ఇప్పటివరకు ఐదుగురు కార్యకర్తలని కాళ్లు చేతులు విరగొట్టారు తంగేడు గ్రామంలో అన్యాయంగా పోలీసులు కొట్టారు ఇవన్నీ నమోదు చేయాలి తప్పనిసరిగా ప్రతి ఒక్క కార్యకర్తకు తెలియజేస్తున్నాను మీకు జరిగిన అన్యాయాన్ని ఫోటోలతో సహా ఎవరైతే మీకు అన్యాయం చేశారో ఎవరైతే మీ మీద అన్యాయంగా అక్రమంగా కేసులు పెట్టారో, పోలీసులను గాని తెలుగుదేశం వాళ్ళు గాని ఎవరైనా సరే ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేయండి అధికారులైతే వాళ్ళు ఎక్కడున్నా వాళ్ళు రిటైర్ అయిన గాని సప్త సముద్రాల అవతల ఉన్న గాని, వారి మీద ప్రత్యేక విచారణ బృందాలేసి న్యాయం జరిగేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటుంది. అని చెప్పి ఈరోజు హెచ్చరిస్తున్నాం బదులుకు బదులు తీర్చుకునే కార్యక్రమం చేస్తాం ఇవి చెప్పడానికే ఈరోజు డీజిల్ బుక్ ప్రారంభించాము కచ్చితంగా



రికార్డు చేసుకొని మీకు జరిగిన అన్యాయానికి న్యాయం చేస్తాం జిల్లాలో ఈరోజు మీటింగ్ జరుగుతుంది రేపు నియోజకవర్గ స్థాయి తర్వాత మండల స్థాయిలో మీటింగ్ జరుగుతుంది ఈ డిజిటల్ బుక్ యాప్ ని మీ స్మార్ట్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకొని మీకు జరిగిన అన్యాయం యొక్క వివరాలు నమోదు చేయాల్సిందిగా తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్కరు స్పందించండి ఈరోజుఎవరైతే అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టి ఉంటారో , రేపు మేము అధికారంలో వచ్చాక వారికి ఎక్కడా పోస్టింగులు ఇచ్చే పరిస్థితి ఉండదు వాళ్ళందరూ మాకు వేరే గాడ్ ఫాదర్ లున్నారు మేము వేరే నియోజకవర్గానికి వెళ్తాము అన్నప్పటికీ వారికి ఎక్కడ పోస్టింగ్ ఇచ్చే పరిస్థితి ఉండదు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తిరిగి మా పార్టీలో చేరతామని, మా ఇన్చార్జి తో మాట్లాడుకున్నామని చెప్పినప్పటికీ, ఎవరైతే మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు వాళ్ల అనుమతిస్తే తప్ప వారిని మా పార్టీలో చేర్చుకునే ప్రశ్న లేదు అని జగన్ మోహన్ రెడ్డి చెప్పారు అని తెలియజేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రతి ఒక్కరు కూడా ఈ డిజిటల్ బుక్ యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు విడుదల రజని,పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు,మరియు సత్తెనపల్లి సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి,మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మరియు జిల్లా మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# డిబిఆర్సీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర సేవ కార్యక్రమం




**లక్ష్యం,రాజుపాలెం**
డిబిఆర్సీ ఆధ్వర్యంలో మండలం లోని కోటనెమాలిపురి గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర సేవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, ఇళ్ల పరిసరాలలో పేరుకు పోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా డిబిఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ గడ్డిపర్తి కోతిరత్నంఅట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ఉంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని, ప్రజల ఆరోగ్యంగా ఉండటానికి శుభ్రత అవసరమని తెలియజేసారు. ఇ లాంటి సేవకార్యక్రంలో ప్రతిఒక్కరు పాల్గొని ఆదర్శవంతగా నిలవలన్నారు. ముందుగా మన గ్రామం మన భత్యాత-స్వచ్ఛతే ఆరోగ్యానికి మొదటి అడుగు అనే సంకల్పంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రంలో గ్రామ పెద్దలు,యువకులు డిబిఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## మూలా నక్షత్రం రోజున 108 మంది వీణా కళాకారులచే ప్రదర్శన



**తెనాలి సెప్టెంబర్27(లక్ష్యంన్యూస్)**
స్థానిక చెంచుపేటలో పద్మావతి కళ్యాణ మండపం నందు శ్రీ సాలి గ్రామమఠం ఆద్వర్యంలో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పూజ్యశ్రీ ప్రజ్ఞా నంద సరస్వతి(బాల స్వామి) స్వయం పర్యవేక్ష లో 108 మంది కళాకారులచే శ్రీ దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా సాయంత్రం 5గంటలకు శ్రీ వీణాసంగీత మహోత్సవము జరుగుతుందని ప్రజ్ఞానంద సరస్వతి తెలిపారు. ఈ కార్యక్రమం సాలిమఠం జాయింట్ సెక్రెటరీ ముద్దాభక్తుని రమణయ్య, గుర్రం భాస్కర వెంకట సుధీర్, కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తారని తెలిపారు.

## భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా విప్లవ జోహార్లు

## భయమెరగని విప్లవ వీరుడు భగత్ సింగ్





**మంగళగిరి సెప్టెంబర్ 27 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
భారత్‌లో బ్రిటీషు పాలన ను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టినభారత స్వాతంత్ర్య సమర యోధుడు ప్రఖ్యాత ఉద్యమకారుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా శనివారం మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గుడి దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గల భగత్ సింగ్ విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ ఏఎన్యూ శాఖ అధ్యక్షులు కృష్ణాంజనేయులు, ప్రధాన కార్యదర్శి అఖిల్, కోశాధికారి వెంకటేష్ నాయక్, పాలెం నాసరయ్య లు పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలెం నాసరయ్య మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదించి యావత్ భరత జాతిలో పోరాట స్ఫూర్తిని రగిలించిన భయమెరుగని విప్లవ యోధుడు షహీద్ భగత్ సింగ్ ను అశేష భారత జాతి గుండెల్లో పెట్టుకొంది. తెల్లవారి దాష్టీకాలను ఎదిరించి విప్లవ బాటలో ముందుకెళ్లి ప్రాణ త్యాగం చేసిన.యువ ప్రాయంలో ఉరికొయ్యను ముద్దాడినా..ఆ యోధుడు భరత జాతికి అందించిన చైతన్యం అమూల్యమైనది.విద్యార్థి ఉద్యమాల్లో ఆయన ఆత్మబలం, త్యాగస్ఫూర్తి ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుందని పాలెం నాసరయ్య పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు..భగత్ సింగ్ జీవితం నుంచి ప్రతి ఒక్కరం స్ఫూర్తి పొందాలి అని కొనియాడారు.

# పద్మశాలిపేటలో స్వస్థనారి సశక్తి పరివార్అభియాన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ దివి అనిత



**తెనాలి సెప్టెంబర్27(లక్ష్యంన్యూస్)**
పట్టణము లోని పద్మశాలిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని16 వవార్డ్ కౌన్సిలర్ దివి అనిత ప్రారంభించగా స్వస్థ నారి సశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ వేముల ప్రియాంక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దివి అనిత మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ శిబిరాలు ముఖ్యంగా మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేయడమైనదని, రాబోయే 10 సంవత్సరాల కాలములో వచ్చు క్యాన్సర్ను ముందుగానే గుర్తించవచ్చని ముఖ్యంగా స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ సర్వీస్ క్యాన్సర్ వంటి క్యాన్సల్ రావడానికి అవకాశం ఉంటుందని, ఇది ఏ వయసులో వారికి అయినా రావచ్చునని కనుక అన్ని వయసుల మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ నోడల్ అధికారివైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ మహిళలకు అవసరమైన వైద్య సేవలను అందించుటకు ఆయుష్ విభాగ వైద్యులుడాక్టర్ రావూరిమోనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ కుంటేనిసర్గ, డాక్టర్ పరిశపోగు హానోక్,పిల్లల వైద్య నిపుణులు టి.మధుబాబు, డాక్టర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ సుజిత ,కంటివిభాగంనుంచి వినోద్ బాబు అందుబాటులోఉన్నారని తెలిపారు. స్త్రీశిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు అధికారిణి పూడి విజయగౌరీ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో లభించే వివిధ పోషక పదార్థాలు మరియు వాటి యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లెప్రసి డిపిఎంఓ జంగం శ్యామ్,మలేరియాసబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్యవిస్తరణాధికారిఅందె బాలచంద్రమౌళి,సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆరోగ్య పర్యవేక్షకురాలుచింతల ప్రసన్న పుష్పలత,దాసరివిజయ కుమారి, కంపసరోజినీ,శానిటరీ సూపర్వైజర్ మైలాఅప్పారావు, ఆరోగ్యపర్యవేక్షకులుదీపాల శ్రీనివాసరావు, దాసరి శివ నాగమల్లేశ్వరరావు, తిరువీధులశివరామ ప్రసాద్, క్షయవ్యాధి సూపర్వైజర్ రవికుమార్,ఆరోగ్యకార్యకర్తమున్నంగిరత్నాకరరావు, సయ్యద్ కరిముల్లా, షేక్ రషీద్, షేక్ బాషీద్, సంకాశరత్ బాబు, షేక్ రషీద్,వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోండి



**గుంటూరు సెప్టెంబర్ 27 లక్ష్యం ప్రతినిధి**
పి పి విధానం ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వారికి ధారాధతం చేయడం ప్రజల వైద్య ఆరోగ్య హక్కులను కాలరాయడమేనని వైయస్సార్ కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ పి వెంకటరెడ్డి ఆరోపించారు. శనివారం వైయస్సార్ కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాదులతో కలిసి లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను అందుబాటులోకి తెచ్చిన ఘనత మాజీ సీఎం జగన్దే అన్నారు. అయితే నేడు సీఎం చంద్రబాబు , వైద్య కళాశాలలను పిపి పద్ధతిన ప్రైవేటు వారికి ధారాధత్వం చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. తద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు వైద్య సీట్లు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. వైద్యాన్ని ప్రైవేటీకరించే ప్రభుత్వం తనపంద మార్చుకోకపోతే మరింత ఉద్యమం చేస్తామని పోలూరి వెంకటరెడ్డి హెచ్చరించారు.

# నరసరావుపేటలో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్

## ప్రతి కుటుంబానికి రూ.3240 ఆదా.



**నరసరావుపేట, సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్):**
జీఎస్టీ 2.0 ద్వారా ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులపై రూ.3240 ఆదా చేసుకునే అవకాశం కలుగుతుందని పల్నాడు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎం వి ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ సెంటర్‌లోని శ్రీ భవన్ నారాయణ స్వామి దేవస్థానం కళ్యాణ మండపంలో జిల్లా పౌరసరఫరాల శాఖ, జీఎస్టీ శాఖ, తూనికల కొలతల శాఖ, ఆహార భద్రత శాఖ సమన్వయంతో ఏపీ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్, నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ కలసి 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిఎం వి ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గతంలో నాలుగు స్లాబులుగా (5%, 12%, 18%, 28%) ఉన్న జీఎస్టీని ఇప్పుడు రెండు స్లాబులకు (5%, 12%) తగ్గించడం జరిగిందని వివరించారు. వ్యాపారస్తులు తమ దుకాణాల వద్ద మార్పు చేసిన జీఎస్టీ స్లాబుల వివరాలను బోర్డులు ఏర్పాటు చేసి ప్రదర్శించాలని సూచించారు. దీని వల్ల వినియోగదారులు, వ్యాపారుల మధ్య వాగ్వివాదాలు ఉండవన్నారు. ఏ నిత్యావసర వస్తువు ఏ మేరకు ధర తగ్గిందో వినియోగదారుడికి స్పష్టంగా వివరించాలని, దీని వల్ల సమస్యలు ఉత్పన్నం కావని పేర్కొన్నారు.పల్నాడు జిల్లా జీఎస్టీ-1 నరసరావుపేట మండల నోడల్ ఆఫీసర్ పున్నారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం తగ్గించేందుకు జీఎస్టీ 2.0ను తీసుకువచ్చాయన్నారు. తగ్గిన జీఎస్టీని అమలు చేయకుండా వ్యాపారస్తులు స్వలాభం కోసం వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏపీ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ బాధ్యత తీసుకొని జీఎస్టీ 2.0 ద్వారా ఏ నిత్యావసర వస్తువు ఎంతెంత తగ్గాయో స్పష్టంగా వ్యాపార దుకాణాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. జీఎస్టీ 2.0 అమలు పర్యవేక్షణ కమిటీల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 1137 విడుదల చేసిందని తెలిపారు. ఈ జీవోలో జిల్లా స్థాయి కమిటీల కింద 31 శాఖల అధికారులను నియమించారని, వీరు జిల్లాలో నూతన జీఎస్టీ స్లాబులు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అని పర్యవేక్షిస్తారని వివరించారు. పర్యవేక్షణలో నూతన జీఎస్టీ స్లాబులను అమలు చేయని వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. కాబట్టి, వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగ్గిన జీఎస్టీ రేట్లకు అనుగుణంగా క్రయవిక్రయాలు చేయాలని సూచించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా సాంబశివరావు మాట్లాడుతూ, వ్యాపారస్తులు ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన నూతన జీఎస్టీ పాలసీకి వ్యాపారస్తులు సంపూర్ణ సహకారం అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి, ఉపాధ్యక్షులు కే కిరణ్ కుమార్,ఎన్ వెంకటేశ్వర్లు చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి పి సతీష్ కుమార్, వన్ టౌన్ కిరాణా మర్చంట్ అధ్యక్షులు పి శ్రీనివాసరావు, కార్యదర్శి కే శ్రీనివాసరావు, టూ టౌన్ కిరాణా మర్చంట్ అధ్యక్షులు డి విజయ్ కుమార్, కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు, వ్యాపారస్తులు, జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సరదాగా ఈతకు వెళ్లి..యువకుడు మృతి



**కారంపూడి : సెప్టెంబర్ 27 శనివారం ( లక్ష్యం న్యూస్ )**
సరదాగా యువకులు ఈతకు వెళ్లి ఒక్కరు మృతి చెందిన ఘటన కారంపూడి లో శనివారం చోటూ చేసుకుంది . స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. నరసరావుపేటకు చెందిన ముగ్గురు యువకులు పదవ తరగతి చదువుతూ దసరా సెలవులు నిమిత్తం కారంపూడి కి చెందిన జాహీరా అనే పెద్దమ్మ వారింటికి పండుగకు వచ్చారు. బట్టలు ఉతుక్కునేందుకు శనివారం వాళ్ల పెద్దమ్మతో ఖాదర్ వలీ, నాగూర్ మేరా, సయ్యద్ సత్తార్ సరదాగా వెళ్లి.. వినకొండ రోడ్ లో గల సాగర్ కుడి కాలవలో ఈత కొడుతూ ముగ్గురు మునిగిపోవడంతో.. స్థానికులు గమనించి వారిని బయటకు తీసేసరికి.. వారిలో ఒక్కరూ సయ్యద్ సత్తార్ అనే యువకుడు మృతి చెందారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో.. మృతి చెందిన యువకుడిని పోస్టుమార్టం నిమిత్తం కారంపూడి ఎస్సై వాసు గురజాల తరలించారు. పోస్టుమార్టం ముగిసిన అనంతరం యువకుడు డెడ్ బాడీ కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. దీంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి.. విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 28-9-2025

# ముఖ్యమంత్రిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన

## సోషల్ మీడియా యాక్టివిస్ట్ అరెస్ట్



**గుంటూరు సెప్టెంబర్ 27 లక్ష్యం ప్రతినిధి**

ముఖ్యమంత్రి చంద్రబాబుపై సోషల్ మీడియా ద్వారా అసభ్యకర వ్యాఖ్యలు చేసిన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గడ్డం శివప్రసాద్ అనే నిందితుడినిసిఐడి పోలీసులు అరెస్టు చేశారు. శనివారం నగరంలోని సిఐడి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అరెస్టు వివరాలు డీఐజీ ఎస్పీ డిఎస్పి లో వివరించారు. గడ్డం శివప్రసాద్ ఫేస్బుక్ ద్వారా సీఎం చంద్రబాబుపై అభ్యంతరకర, అసభ్యకర వ్యాఖ్యలు చేసి యావత్ రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు కారణమయ్యాడని తెలిపారు. టిడిపికి చెందిన కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన సిఐడి పోలీసులు చాకచక్యంగా శివప్రసాద్ ను పట్టుకున్నారు. అరెస్టు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఐజి తో పాటు ఎస్పీ శ్రీనివాస్, డిఎస్పి రవి కిరణ్ మాట్లాడారు. సోషల్ మీడియా ద్వారా మార్ఫింగులు , అసభ్యంగా పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ముంపు కాలనీలలో పర్యటణ

## మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరువు సెప్టెంబర్ 27( లక్ష్యం ప్రతినిధి )**

చిట్కుల్ గ్రామంలో వరద నీటితో ముంపునకు గురవుతున్న పలు కాలనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం చిట్కుల్ లోని ముంపు కాలనీలలో పర్యటించి ముంపు సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. గత మూడేండ్లుగా వరద ముంపునకు గురవుతూ వర్షాకాలం వస్తుందంటే తీవ్ర భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27 (లక్ష్యం ప్రతినిధి)**



గాజులరామారం - మెడికల్ క్యాంపునరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశ ఆరోగ్య ముఖచిత్రం మార్చే దిశగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది, ఈ నేపథ్యంలో గాజులరామారం డివిజన్లోని శివపురం కాలనీ లో మెడికల్ హెల్త్ సెంటర్ లొ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్ రావుల శేషగిరి గారు, లీగల్ కన్వీనర్ శివానంద్ గారు, అధ్యక్షులు సాయినాథ్, కార్యదర్శి జ్ఞానేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్ ఠాకూర్,శ్రీనివాస్,రేవతి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ బండారి, శివ సాయి హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్ , మహేష్ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రధర్ , క్యాప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష గారు, రఘునాథ్, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంస్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలలో నీరు నిలవకుండా చూసుకోవాలి..



## ఏవో హరిప్రసాద్.

**యద్దపాడుసెప్టెంబర్ 27(లక్ష్యం న్యూస్)**

గ్రామంలో ఇటీవల అధిక వర్షాలు అందుకున్న పత్తి మరియు మిరప పొలాలను మండల వ్యవసాయ అధికారి ఏ. హరి ప్రసాద్, ఉద్యాన వన శాఖ అధికారి ఆర్. శ్రీలక్ష్మి సందర్శించారు. ఉద్యాన శాఖ అధికారి ఆర్ శ్రీ లక్ష్మి మిరప చేలో తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. ఎంత వర్షం పడినప్పటికీ చేలలో నీరు నిలబడకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.సాధ్యమైనంత మేర త్వరగా నీటిని మడిలో ఉంచి బయటికిపంపి మొక్క చనిపోకుండా ఉండేందుకు పైపాటుగా ఎరువులను పిచికారి చేసుకోవాలని,దీని కొరకు మిరపలో వర్షములు ఆగిన వెంటనే 19.19.19 ఎకరాకు ఒక కిలో చొప్పున పిచికారి చేసుకోవాలనివర్షాలు ఆగిన వెంటనే అంతర కృషి చేసి కలుపు తొలగించడమే కాకుండా నెల ఆరే విధంగా చేసుకోవాలని ఇపదాతులోపం తో మొక్కలు పాలిపోయినట్లుగా కనబడినట్లయితే నివారణకు 10 లీటర్ల నీటికి 50 గ్రాముల అన్నభేది తోపాటు 10 గ్రాముల నిమ్మ ఉప్పు కలిపి పిచికారి చేసుకోవాలని వేరుకుళ్ళు ఎక్కడైనా గమనించినట్లయితే మొక్కలు చనిపోకుండా ఉండటానికి కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి మూడు గ్రాములు చొప్పున కలిపి వేర్లు తడిచే విధంగా నీటిని పిచికారి చేయాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఏ హరి ప్రసాద్ మాట్లాడుతూపత్తిచేలలో నీరు నిలపడకుండా చూసుకోవడంతో పాటు ఎక్కడైనా నీరు నిలబడినట్లు లేదా అధిక తేమ ఉన్నచో మొక్కలు చనిపోకుండా ఉండటానికి పై పాటుగా 19.19.19. ఎకరాకి ఒక కిలో చొప్పున, గూడ, పిందే రాలిపోకుండా ఉండటానికి సూక్ష్మ ధాతువుల నివారణకు ఫార్ములా 4 (మ్యాక్స్) ఎకరాకి 400 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్, ఉద్యాన శాఖ అధికారిఆర్ శ్రీలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్ అనుపమ, రైతు జొన్నలగడ్డ శివ ఆంజనేయులు పాల్గొన్నారు.

# ధనలక్ష్మి అమ్మవారి అలంకరణతో దర్శనమిస్తున్న

## కారంపూడి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**కారంపూడి: సెప్టెంబర్ 27 శనివారం ( లక్ష్యం న్యూస్)**



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆరవ రోజు ధనలక్ష్మి అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. 40 లక్షల కరెన్సీ నోట్లతో అలంకరించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ అలంకరణ చూడటానికి చుట్టుపక్కల ప్రజలు అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు స్వీకరించ జిల్లా కలెక్టర్

**నరసరావుపేట సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్)::**





పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 4 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారి మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకం గా చోరవ తీసుకోని ప్రతి నెల నాలుగవ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేషస్పందన










**పొదలకూరు. సెప్టెంబర్ 27( లక్ష్యం ప్రతినిధి )**

నెల్లూరు జిల్లా లోని పొదలకూరు లో ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సోమిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా ను prarambhin తెలుగుదేశం పార్టీ నాయకులు, స్కిల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు హాజైన్నారు. ఈ జాబ్ మేళా కు 254 మందికి పైగా 14 కంపెనీలో ఉద్యగా అవకాశాలు కల్పించేందుకు ఇంటర్యులు నిర్వహించిన్నారు. 125 మందికి పైగా ఆఫర్ లెటర్ విడుదల చేసినారు. సర్వేపల్లి నియోజకవర్గం యువత కోసం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు సాధ్వినియోగించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. పొదలకూరు ప్రాంత ప్రజా తరుపున సోమిరెడ్డి కి ధన్యవాదములు పి ఏ సి యస్ అధ్యక్షులు తలచిరు మస్తాన్ బాబు

# జంట హత్యల కేసులో విచారణకు హాజరైన పిన్నెల్లి సోదరులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**


విచారణకు హాజరవుతున్న పిన్నెల్లి సోదరులు

కొద్దినెలల క్రితం వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామ సమీపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుల జంట హత్యల కేసులో విచారణకు శనివారం పిన్నెల్లి సోదరులు మాచర్ల రూరల్ సర్కిల్ పోలీసుస్టేషన్లో హాజరైయ్యారు. గురజాల డిఎస్పీ జగదీష్, మాచర్ల రూరల్ సిఐ నఫీజ్ బాషాలు విచారణ అధికారులుగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, కండ్లకుంట గ్రామ సర్పంచి పిన్నెల్లి వెంకటరెడ్డిలను విచారిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు స్టేషన్లో హాజరు అయ్యారు. ఒక్కొక్కరిని విడివిడిగా అధికారులు విచారిస్తున్నట్లు తెలిసింది. ముందుగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మధ్యాహ్నం 3 గంటల వరకు విచారించినట్లు సమాచారం. తర్వాత పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని విచారించారు. న్యాయవాదులు సమక్షంలో ఈ విచారణ జరుగుతుండటంతో పిన్నెల్లి సోదరులు వెంట హైకోర్టు న్యాయవాదులు హాజరైయ్యారు. మే 24న టిడిపి నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులను కారుతో ఢీ కొట్టి, బండరాయితో మోది హాత్య చేసిన జంట హత్యల కేసులో 6వ నిందితుడు రామకృష్ణారెడ్డి, 7వ నిందితుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, 8వ నిందితుడు పిన్నెల్లి వెంకటరెడ్డిలు.ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వీరు మొదట హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టులో అరెస్టు నుండి ఊరట లభించింది. కేసు విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు విచారణకు పిలవటంతో విచారణకు హాజరైయ్యారు. ఎన్నికల సమయంలో పోలింగ్ అనంతరం మాచర్ల నుండి వేరే ప్రాంతానికి వెళ్లిపోయిన పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఇంతవరకు మాచర్లకు రాలేదు. ఏడాది తరువాత పోలీసుల విచారణ నేపథ్యంలో మాచర్లకు వచ్చారు. విచారణకు పిన్నెల్లి సోదరులు హాజరు అవుతున్న సంగతి తెలుసుకొని నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. మాచర్ల పట్టణ సిఐ ప్రభాకర్, కారంపూడి సిఐ శ్రీనివాసరావులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కువ మంది ఆ పరిసర ప్రాంతాలకు రాకుండా చర్యలు తీసుకున్నారు.

# ప్రత్తిపాటి నివాసంలో మద్దుమాల రవి పుట్టినరోజు వేడుకలు..

**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్**



మాజీ మంత్రి,శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో దళిత ముద్దుబిడ్డ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి బాబు పుట్టినరోజు వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి.ప్రత్తిపాటి మధుమాల రవి బాబుకి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలుతెలియజేశారు.శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుమాట్లాడుతూ క్రమశిక్షణతో పని చేసుకుంటూ ఏ పని అప్పగించిన తనదైన శైలిలో ఎంతో క్షుణ్ణంగా జాగ్రత్తగా పని చేసుకోవడం అందరి తలలో నాలికల కలిసి పోవడం పార్టీలో అందరితో కలిసి పోవడం ఏ కార్యక్రమం తలపెట్టిన ఎంతో చక్కగా వర్క్ చేయటం కార్యక్రమాన్ని సక్సెస్ చేయడంలో ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి అని అన్నారు. ఎస్సీ నాయకులు మాట్లాడుతూ. దళితవాడల్లో అభివృద్ధి కొరకు అందర్నీ ఒక తాటి మీదకి తెచ్చే విధంగా తన ఎంతో చక్కగా పనిచేయటం అందర్నీ కలుపుకొని పోవటం అందరితో అనుబంధం పెంచుకొని చక్కగా నడుచుకోవడం ఎక్కడ ఏ ఇబ్బంది కలిగిన అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆ ఇబ్బందిని తొలగించటం అందరికీ అండగా ఉండే విధంగా నిలబడటం మా నాయకుడికి పట్టణ ప్రధాన కార్యదర్శి ఇవ్వటం ఇచ్చిన తర్వాత కృషి చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని వ్యక్తి చేశారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో భారీ కేక్ కట్ చేసి మద్దుమాల రవికి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ కొండా వీరయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్. పిల్లి కోటి,రాష్ట్ర నాయకులు తుపాకుల అప్పారావు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్టుపల్లి మాణిక్యరావు, మహిళా మణులు ఎస్సీ నాయకులు. కూటమి లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి - సంక్షేమంలో చంద్రబాబు కాలంతో పోటీపడుతున్నారు : ప్రత్తిపాటి

-అన్నాక్యాంటీన్లతో పేదల కడుపునింపుతున్న నాయకుడు చంద్రబాబు
-కేవలం 150 రోజుల్లో మెగా డీఎస్సీ అమలుతో లోకేశ్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు
-అన్నదాతా సుఖీభవ పెట్టుబడిసాయం రైతులకు వరం



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27(లక్ష్యంన్యూస్)**
సూపర్ సిక్స్ సూపర్ హిట్ అవడంతో వైసీపీ నిద్రలేని రాత్రుళ్లు అనుభవిస్తోందని, గత ఐదేళ్ల పాలన ప్రజలకు పీడకలగా మిగిలిందని, సమస్త వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, అలాంటి స్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి చంద్రబాబుకు 15 నెలలు పట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

**శనివారం శాసనసభలో 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్' అన్న అంశంపై చేపట్టిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు.**

రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కాలంతో పోటీపడుతూ.. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల అంచనాలకు మించి కూటమిప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి, సంక్షేమమనే జోడు గుర్రాలపై సవారీ చేస్తోంది. జగన్ రెడ్డి అంతగా ఆర్థిక విధ్వంసం చేసినా ఇన్ని పథకాలు.. సకాలంలో ఎలా అమలుచేస్తున్నారని ప్రజలు కూడా ఆశ్చర్యపోతున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ..1000పెంచడానికి జగన్ ఐదేళ్లు పడితే..**
**చంద్రబాబు 5 రోజుల్లో పింఛన్ రెట్టింపు చేశాడు**

ఐదేళ్లలో జగన్ పెంచలేని సామాజిక పింఛన్లను చంద్రబాబు కేవలం 5 రోజుల్లోనే పెంచాడని, రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచిన ఘనత ఆయనదేనని ప్రజలే చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ కు రూ.1000 పెంచడానికి ఐదేళ్లు పట్టిందన్నారు. 64 లక్షల మందికి కేవలం పింఛన్లకే 15నెలల్లో రూ.45వేల కోట్లు పంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదని ప్రత్తిపాటి కొనియాడారు. పింఛన్ల పెంపులో జగన్ మాటలకు పరిమితమైతే, చంద్రబాబు చేతల్లో నిరూపించాడని ప్రజలే చెప్పుకుంటున్నారన్నారు.

**తల్లికి వందనం అమలుతో కూటమిప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది.**

తల్లికి వందనం పథకం అమలుతో కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని, గతంలో జగన్ ఇంట్లో ఇద్దరు పిల్లలుంటే కేవలం ఒక్కరికే అమ్మఒడి ఇచ్చి మోసగించాడన్నారు. ఆ సొమ్ముకూడా తర్వాత నాన్నబుడ్డి పేరుతో రూ.30వేలకోట్లు తిరిగి తనఖజానాకే చేర్చాడన్నారు. కానీ నేడు యువ నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో 64 లక్షల మంది విద్యార్థులకు ఒకేరోజు తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయడం జరిగిందన్నారు.

**అన్నదాతా సుఖీభవ కింద 47లక్షల రైతాంగానికి పెట్టుబడి సాయం**

అన్నదాతా సుఖీభవ కింద ఇప్పటికే ప్రభుత్వం రూ.7వేల తొలివిడత సాయం రైతులు ఖాతాల్లో వేసిందని, మిగిలిన సొమ్మును కూడా త్వరలోనే జమచేస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. ఏడాదికి రూ.20వేల పెట్టుబడి సాయం 47 లక్షల మంది రైతాంగానికి ప్రభుత్వం అందచేస్తోందన్నారు.

**స్త్రీశక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతోంది.**

స్త్రీ శక్తి పథకం కింద ఇప్పటికే 5కోట్ల మంది బస్సుప్రయాణాన్ని వినియోగించుకున్నారని, ఏటా ఆర్టీసీపై రూ.2వేలకోట్ల భారం పడుతోందన్నారు. ఈ పథకం వల్ల ఉపాధి, ఉద్యోగాలు చేసుకునే మహిళలకు మంచి లబ్ధి కలుగుతోందన్నారు.

**కేవలం 150 రోజుల్లో మెగాడీఎస్సీ అమల్లో లోకేశ్ కృషి అసామాన్యం..**

మెగా డీఎస్సీని సాకారం చేయడం ద్వారా ప్రభుత్వం వేల కుటుంబాల్లో దసరా పండుగ సంతోషాన్ని ముందే తీసుకొచ్చిందన్న ప్రత్తిపాటి, నియామకపత్రాలు అందుకున్న అభ్యర్థుల కళ్లల్లోని ఆనందమే అందుకు నిదర్శనమన్నారు. కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీని పారదర్శకంగా అమలు చేయడంలో మంత్రి లోకేశ్ కృషి అసామాన్యమని, డీఎస్సీ నిర్వహణకు అడ్డుపడుతూ న్యాయస్థానాల్లో వేసిన 100కు పైగా పిటిషన్లను పరిష్కరించి మరీ నూతన ఉపాధ్యాయుల కల నిజం చేశాడని ప్రత్తిపాటి తెలిపారు

**జగన్ పేదల నోటికాడ కూడు తీస్తే..చంద్రబాబు మూడుపూటలా వారి కడుపు నింపుతున్నారు.**

204 అన్నా క్యాంటీన్ల ఏర్పాటుతో ప్రభుత్వం పేదల కడుపు నింపుతోందని, రెక్కాడితే గానీ డొక్కాడని ఎందరో కూలీలకు ఈ క్యాంటీన్లు ఎంగానే ఉపయోగపడుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ రెడ్డి పేదల నోటివద్ద కూడు లాగేసి క్షమించరాని తప్పు చేశాడన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే చంద్రబాబు పేదల ఆకలి బాధ తీర్చాడన్నారు. పథకాల్లో అమల్లో భాగంగా అతి త్వరలోనే ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద ఆటోడ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15వేలు అందించనుందన్నారు.
పథకాలే కాకుండా వర్గాల వారీగాప్రజలకు పలురకాల రాయితీలు, సబ్సిడీలు అందిస్తున్న ఘనత కూటమిప్రభుత్వానిదని బీసీలకు గృహ నిర్మాణం కోసం రూ.50 వేలు, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు రూ.98 వేల వరకు సబ్సిడీ అందిస్తోందన్నారు.

**13,226 గ్రామసభల నిర్వహణ.. రూ.25 లక్షల ఆరోగ్య బీమా.. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ప్రజాప్రభుత్వ పనితీరుకు నిదర్శనం**

రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం పూర్తి సానుకూలతతో ఉందని, వేగంగా జరిగే పనులే అందుకు నిదర్శమని ప్రత్తిపాటి తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో 13,326 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం ప్రపంచ రికార్డ్ అని ప్రత్తిపాటి తెలిపారు. పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం వేగంగా పనిచేయడం సామాన్య విషయం కాదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసిన యూనివర్సల్ హెల్త్ పాలసీ, రూ.25లక్షల ఆరోగ్యబీమా అందించడం పేదలకు వరమన్నారు. దేశవిదేశాల్లోని పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి తొలుత ఏపీకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న బ్రాండే నిదర్శనమన్నారు. రాష్ట్రానికి రూ.10 లక్షలకోట్ల పెట్టుబడులు రావడం జరిగిందన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన కూడా ప్రభుత్వం త్వరలోనే సాధ్యం చేస్తుందని, ఇప్పటికే 7లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. పోలవరం-అమరావతి నిర్మాణ పనులు రెట్టింపు స్పీడ్ తో జరుగుతున్నాయని, బాధ్యతాయుతమైన ప్రజా ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని ప్రత్తిపాటి సభసాక్షిగా స్పష్టంచేశారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో పెమ్మసాని









**తెనాలి సెప్టెంబర్27(లక్ష్యంన్యూస్)**
పట్టణంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం పాల్గొన్నారు.ముందుగా శివాజీ చౌక్ లోని కాళీమాతను దర్శించుకుని, అనంతరం బోస్ రోడ్డులో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్దకు చేరుకోగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని పెమ్మసాని దర్శించుకుని, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన పిదప శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా ఆలయంలో ఏర్పాటు చేసిన వారాహి దేవి, కామాక్షి అమ్మవార్లను దర్శించుకున్న పెమ్మసాని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అనంతరం విలేకరులతో పెమ్మసాని మాట్లాడుతూ**

ప్రజలందరికీ దేవి శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థానం కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని విద్యుత్ దీపాలంకరణతో దేవస్థానాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. ప్రజలు ఎంతో ఆనందంగా ఉత్సవాలకు హాజరవుతుండటం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని పెమ్మసాని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నెల్లూరు లో ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షలు కొట్టేసిన నకిలీల ఆటకట్టించిన వేదయపాలెం సిఐ కె .శ్రీనివాసరావు

## నకిలీ క్రైమ్ బ్రాంచ్ స్ఐ ని మరో కేటుగాడి ని అరెస్ట్ చేసి అసలు గుట్టు విప్పిన వేదాయపాలెం పోలీసులు



**నెల్లూరు సెప్టెంబర్ 27 ( లక్ష్యం ప్రతినిధి )**
నిందితులు రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన దేవెళ్ల సాయికృష్ణ,దేవెళ్ల పోలయ్య వారివద్ద నుండి కారు తో పాటు స్కూటీ లు, బుల్లెట్ బైక్ తో పలు వస్తువులు స్వాధీనం నెల్లూరు రూరల్ మండలము, న్యూ మిలిటరీ కాలనీ, 8వ వీధి నివాసి అయిన A-1 ముద్దాయి, తాను క్రైమ్ బ్రాంచ్ (విజయవాడ) సి.ఐ. అని చెప్పుకుంటూ పోలీసు యూనిఫాం ధరించి మరికొంత మంది తో కలిసి, ఫారె స్ట్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యగాలు ఇప్పస్తానని నమ్మబలికి ఫిర్యదుదారుడు మరియు మరికొందరి వద్ద నుండి మొత్తం రూ.51 లక్షలు ఆన్లైన్ లావాదేవీలు మరియు నగదు రూపంలో వసూలు చేసి, ఉద్యగాలు ఇప్పించకుండా మరియు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతుండగా బాధితులకు అనుమానం వచ్చి విచారించగా అతను ప్రభుత్వ ఉద్యగీ కాదని తెలిసి అతని వలన మోసపోయినట్లు గ్రహించి 24.09.2025న ఉదయం 11.00 గంటలకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్ నందు బాదితులు ఫిర్యదు ఇవ్వగా కేసు నమోదుచేసినారు.

# జిల్లా పరిషత్ స్థలాల అన్యాక్రాంతంపై కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

## నెహ్రు నగర్ సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్**
పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాంతంలో జిల్లా పరిషత్ సోషల్ వెల్ఫేర్ విభాగం ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలాలు అన్యాక్రాంతమైన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ సమావేశంలో ఈ సమస్య చర్చకు వచ్చింది. ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ ఈ సమస్యను సమావేశంలో ప్రస్తావించారు.అనంతరం, అడపా మోహన్ మాదిగ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాను వ్యక్తిగతంగా కలిసి అర్జీని సమర్పించారు. అర్జీని పరిశీలించిన కలెక్టర్ కృతికా శుక్లా తక్షణమే ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.కలెక్టర్ వెంటనే చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ కి ఎండార్స్ ఇచ్చి, సమస్య పరిష్కారంపై ఫోన్ ద్వారా కూడా చర్చ జరిపారు. అనంతరం, కలెక్టర్ ఇచ్చిన ఎండార్స్ కాపీలను చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ కి అందజేసినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ, స్థానికంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజల భూసంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ తక్షణమే స్పందించడంపై ఎమ్మార్పీఎస్ హర్షం వ్యక్తం చేసింది.

# జాబ్‌మేళాలో 71 మంది ఉద్యోగాలకు ఎంపిక

ఫోటోరైటప్ : 27 ఎంసిఎల్ 04:


జాబ్‌మేళాకు హాజరైన నిరుద్యోగులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల పట్టణంలోని శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ కళాశాలలో శనివారం మేగా జాబ్‌మేళా జరిగింది. ఈ జాబ్ మేళా కు 10 కంపెనీలు హాజరు కాగా, 178 మంది నిరుద్యోగులు ఇంటర్యూలకు హాజరుఅయ్యారు. అందులో 71 మంది ఉద్యోగాలకు ఏంపిక అయ్యారు. జాబ్ మేళాకు ముఖ్య అతిధిగా హాజరైన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జె.లక్ష్మి కుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ వారు ఈ జాబ్ మేళ నిర్వహించడం చాలా సంతోషకరమని తెలియజేశారు, నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు నైపుణ్యాభివృద్ధి సంస్థ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నదని, దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి యం. రవీంద్ర నాయక్, వీరాంజనేయులు, అంజి రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శ్రీకాంత్, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు, ఎస్.కే.బి.ఆర్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీకి ఎంపికైన మాచర్ల సెయింటాన్స్ విద్యార్థి ఆలేటి కార్తీక్



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
స్పోర్ట్స్ కోటాలో ట్రిబుల్ ఐటీ సీటుకు మాచర్ల సెయింటాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ఆలేటి కార్తీక్ నూజివీడు ట్రిబుల్ ఐటీ కాలేజీ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత కార్తీక్ ను పూల బొకేతో ప్రత్యేకంగా అభినందించారు. సిస్టర్ సుజాత మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా బాగా రాణించాలని, తల్లిదండ్రులకు, స్కూళ్లకు, మాచర్ల పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సిస్టర్ శ్వేత, పిఈటి కుమార్, సెంటెన్స్ స్కూల్ సీనియర్ రికార్డ్ అసిస్టెంట్ ఎం నాగేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థులు కార్తీక్ కు అభినందనలు తెలిపారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

ఆదివారం 28-9-2025

# జేపీసీ నాయకులు నిరసన





**నరసరావుపేట సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో రాష్ట్ర స్థాయి విడబ్ల్యూఎస్ఈ, జేపీసీ పిలుపుమేరకు పల్నాడు జిల్లా జేపీసీ నాయకులు నిరసనలో భాగంగా జాతీయ నాయకుల విగ్రహాలకు వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ కి మరియు భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి వినతిపత్రం సమర్పించి వారికి సమస్యలు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు కొమ్మలపాటి ప్రతాప్ కుమార్ , శ్రీధర్ రెడ్డి, షేక్ కరిముల్లా, మేడా నాగేశ్వరరావు, మహమ్మద్ అలీ, చింత ఆంజనేయులు, చెన్నయ్య, మున్న, రమేష్ , జోసఫ్ , జయలక్ష్మి, సత్యప్రియ మరియు పుష్పాంజలి పాల్గొనడం జరిగింది

# ప్రజలకు కావాల్సింది సుపరిపాలన



మాట్లాడుతున్న డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
ప్రజలకు కావాల్సింది సుపరిపాలన అని రెడ్ బుక్ రాజ్యాంగం కాదని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలన, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వ పాలన ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. ప్రజలకు కావాల్సింది ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు కాదు. గ్రామాలలో అభివృద్ధి, శాంతి భద్రతలు సక్రమంగా అమలు చేసే ప్రభుత్వం కావాలన్నారు. గత 11 ఏళ్లుగా రాష్ట్రంలో సాగుతున్న అరాచక– అబద్ధాల ప్రభుత్వాలను ప్రజలు తీవ్ర అసహనంతో చూస్తున్నారని, తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము కోటేశ్వరరావు, వంగపాటి నాగరాజు, రాజారావు మాస్టారు, దొడ్డ శ్రీనివాసరావు, నాజర్ వలీ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండటన్ని అభినందించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్**
పల్నాడుజిల్లామాచర్ల లో రాజకీయ కక్షతో జరిగిన తోట చంద్రయ్య హత్య సంచలనం రేపిన నేపథ్యంలో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడానికి వారి కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం జరిగింది. శాసన మండలిలో చర్చ సందర్భంగా చంద్రయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండటాన్ని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ప్రభుత్వాన్ని అభినందించారు.

## మైనారిటీల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించే నేత ప్రత్తిపాటి. తెలుగుదేశం పార్టీ మైనారిటీ నేతలు



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 లక్ష్యంన్యూస్**
ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తూ, వారి జీవన ప్రమాణాలను గత రెండు దశాబ్దాలుగా మెరుగుపరచి వారికి రాజకీయ గుర్తింపును నియోజకవర్గ వ్యాప్తంగా తెచ్చిన మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వంటి నాయకునిపై అవాకులు, చావాకులు పేలితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదాను తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నేతలు హెచ్చరించారు. నిన్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జాన్ సైదా అనే కాంట్రాక్టర్ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలకు సరఫరా చేసిన వస్తువులకు సంబంధించిన కాంట్రాక్ట్ లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పాడటం జరిగిందని, దానిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తే, సదరు అంశాన్ని తప్పుదోవ పట్టించాడానికి నిన్న జాన్ సైదా ప్రెస్ మీట్ లో ప్రస్తావించిన పలు అంశాలపై నేతలు స్పందించడం జరిగింది. పేట పట్టణంలో ట్రాన్స్ పోర్ట్, మెకానికల్, ఆటోమొబైల్స్, ఓల్డ్ బారన్, రియల్ ఎస్టేట్, ఫ్రూట్స్, గ్రావెల్ సరఫరా వంటి రంగాలలో ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన పలువురు ఉన్నత స్థానాలలో ఉన్న సంగతి బహుశా ఈ జాన్ సైదా కు తెలియకపోవచ్చునని, పేట నియిజకవర్గంలో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, గత 26 సంవత్సరాలుగా ఏ ఒక్క వ్యాపారీ ప్రత్తిపాటి పుల్లారావు వల్ల ఇబ్బంది పడిన సందర్భం లేదని, నీకు దమ్ము ఉంటే ఒక్క వ్యాపారి చేత ఈ పాతికేళ్లలో ఏం ఇబ్బంది పడ్డారో చెప్పించాలని నేతలు సవాల్ విసిరారు. పేటవైస్సార్సీపీ సీటును ఆశించి, కేవలం గుర్తింపు కోసం నాడు జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ పేరుతో ఒక సంస్థను పెట్టి, 4మసీదులకు, 2చర్చీలకు చందాలు ఇచ్చి, ఎదో పేట నియోజకవర్గాన్ని ఉద్ధరించడానికి వచ్చినట్లు మాట్లాడితే, ప్రజలు పిచ్చివాళ్ళు కారని నేతలు తెలిపారు. మరి 2024 పేట సీటును ప్రకటించిన నాటి నుండీ నీ సేవా కార్యక్రమాలు ఎటు పోయాయాని నేతలు ప్రశ్నించారు. సంవత్సర కాలంగా నా సంస్థ పై అసెంబ్లీ లో ప్రత్తిపాటి మాట్లాడుతున్నారని చెబుతున్నావు, మరి వందల కోట్ల ప్రజా ధనాన్ని కొందరు ఉన్నత అధికారులను అడ్డం పెట్టుకుని నువ్వు బినామీగా ఉండి దోచుకుంటే, బాధ్యత గల శాసన సభ్యునిగా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేసి, నీ అవినీతి పై ప్రశ్నించడం తప్పు అనే హక్కు నీకు ఎక్కడ ఉంది అని నేతలు ప్రశ్నించారు.నువ్వు ఆర్థికంగా ఎదిగితే ఎవడికి నష్టం అని నేతలు సూటిగా ప్రశ్నించారు. ప్రత్తిపాటి పుల్లారావు మిమ్మల్ని ఏదో డబ్బులు డిమాండ్ చేశారని నిందారోపణలు చేస్తున్నావు, దమ్ము ఉంటే ఎక్కడ మిమ్మల్ని డబ్బులు అడిగారో నిరూపించాలని,అలా నిరూపిస్తే మేము రాజకీయ సన్యాసం తీసుకుంటామని, నిరూపించలేకపోతే, నువ్వు ప్రత్తిపాటి పుల్లారావుకి బహిరంగ క్షమాపణలు చెప్పడానికి సిద్ధంగా ఉండాలని నేతలు సవాల్ విసిరారు. మీరే నాణ్యమైన వస్తువులు సరఫరా చేసి ఉంటే ఇంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నువ్వు రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర మిషన్ పేరిట చేసిన పనులలో ఎంత అవినీతి చేసావో అన్నీ ఆధారాలు ఉన్నాయని, త్వరలో వాటిని బయటపెట్టనున్నామని నేతలు తెలిపారు. ఒక ముస్లిం మైనారిటీ వ్యక్తి గా నీకు నిజాయితీ ఉంటే, నువ్వు చేసిన పనులు మీద న్యాయ విచారణ చేయించుకుని, నీ నిజాయితీ నిరూపించుకోవాలని, అంతే గానీ అవినీతి కార్యక్రమాలు చేసి, మతాన్ని అడ్డు పెట్టుకుంటే చూస్తూ సహించబోమని నేతలు తెలియజేసారు. మైనారిటీలను ప్రత్తిపాటి పుల్లారావు తన గుండెల్లో పెట్టుకుని ఆదరించాడని, దానికి నిలువెత్తు సాక్ష్యాలు గా నేడు మార్కెట్ యార్డు చెర్మన్, మున్సిపల్ చైర్మన్ , పార్టీ అధ్యక్షులు వంటి ప్రతిష్టాత్మక పదవులు నిర్వహిస్తున్న మేమే ఉదాహరణ అని షేక్ కరీముల్లా, షేక్ రఫానీ, పఠాన్ సమద్ ఖాన్ లు తెలియజేశారు.

## పాలేటి సింగయ్యకు నివాళులర్పించిన డాక్టర్ భార్గవరెడ్డి



**సత్తెనపల్లి రూరల్,సెప్టెంబర్ 27(లక్ష్యం న్యూస్):**
పాలేటి సింగయ్య కి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి.
సత్తెనపల్లి రూరల్ మండలం లక్కరాజు గార్లపాడు గ్రామానికి చెందిన పాలేటి సింగయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి... ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలక జైపాల్, గోపిదేవి శివయ్య, జొన్నలగడ్డ వెంకట్రావు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు(మాస్టర్), పాలేటి యోహాన్, ఎర్రసాని లక్ష్మయ్య, సొప్పర చిన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## భూ సేకరణ పనులు వేగవంతం చెయ్యాలని

# ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు

**ఏలూరు,సెప్టెంబర్ 27 (లక్ష్యం) ప్రతినిధి:**
పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ పనులకు సంబంధించిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.విట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ రేట్ నుండి పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ఏలూరు తూర్పుగోదావరి మన్యం జిల్లాలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో భాగంగా భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మాణాలు, తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో 4434 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలలో గుర్తించిన భూములకు సంబంధించిన భూసేకరణ ప్రకటనలు జారీ చేయాలన్నారు. మిగిలి ఉన్న భూ సేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలలో భూసేకరణకు అవసరమైన భూములను గుర్తించాలని, భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భూములు గుర్తించిన తర్వాత ఆయా రైతులతో ఆర్డీవో, డి ఎస్పి అధికారులు చర్చించి వారి సమక్షంలో గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, స్పెషల్ కలెక్టర్ యస్. సరళ వందనం, అల్లూరి సీతారామరాజు జిల్లా భూసేకరణ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దాల్లు, డిప్యూటీ తహసీల్దాల్లు, తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్స్‌లో ఘనంగా దాండియా ఉత్సవాలు

**చేబ్రోలు సెప్టెంబర్ 27( లక్ష్యం న్యూస్ )::**
చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో దసరా పండుగను పురస్కరించుకుని విద్యార్థులు నవరాత్రి వేడుకలు, దాండియా, బతుకమ్మ, గర్బా, సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరయ్యారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజున యూనివర్సిటీలో అమ్మవారిని శ్రీలలితా త్రిపురసుందరి దేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా లావు రత్తయ్య మాట్లాడుతూ నవరాత్రుల్లో ఆరో రోజు చాలా విశేషమైనదన్నారు. శ్రీ లలిత త్రిపురసుందరి అమ్మవారు శక్తి రూపిణి, సర్వమంగళకారి, సౌందర్య స్వరూపిణి. ఆమెను జగదంబగా, కామేశ్వరి, రాజరాజేశ్వరి, కాదంబినీ, చతుర్బాహు రూపిణిగా భక్తులు ఆరాధిస్తారన్నారు. శ్రీ లలిత త్రిపురసుందరి అమ్మవారు కేవలం శక్తి రూపమే కాకుండా, స్నేహం, కరుణ, దయ, సౌందర్యాలకు ప్రతీకని, 'లలిత' అనే పదం సౌమ్యత, లాలిత్యం, సౌందర్యం సూచిస్తుందన్నారు. 'త్రిపురసుందరి' అంటే మూడు లోకాలలోనూ సుందరతకు ప్రతిరూపం అని అర్థమన్నారు. అమ్మవారి ఆశీర్వాదం సౌభాగ్యం, ఐశ్వర్యం, జ్ఞానం, సద్బుద్ధిని ప్రసాదిస్తుందన్నారు. నవరాత్రి అంటే కేవలం తొమ్మిది రోజులు చేసుకునే ఉత్సవం కాదని... స్త్రీ తత్వం తాలూకు మూడు పరిమాణాలైన దుర్గ, లక్ష్మి, సరస్వతిగా కొలిచే ఉత్సవమన్నారు. అమ్మవారిలోని ధైర్యసాహసాలను మహిళాలోకం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నలుగురిలో కలవలేకపోతున్నామకునే విద్యార్థులకు నవరాత్రుల్లో చేసే దాండియా, గర్బా నృత్యాలు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. స్నేహితులు, బంధువులతో కలిసి నృత్యం చేయడం, సంతోషంగా గడపడం వంటివన్నీ మీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని విద్యార్థులకు తెలియజేశారు. మీరు ఎంచుకున్న నృత్యం ఏ రూపంలో ఉన్నా... అందరితో కలిసి ఆడుతూ, పాడుతూ ఉంటే మీలోనూ బృంద స్ఫూర్తి పెరుగుతుందన్నారు. ఈ విధంగా నృత్యాలు చేయడం వల్ల శరీరం మొత్తానికి వ్యాయామంతో పాటు, గుండెకు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ సంస్కృతి, సంప్రదాయాలను ఇదే విధంగా కొనసాగించాలన్నారు. ఆడపిల్లలు సల్లంగ బతకాలని కోరుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు ఊపిరిపోశారని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

# ఏపీను స్పోర్ట్స్ డెస్టినేషన్‌గా మారుస్తాం!



ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ – శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

**చేబ్రోలు సెప్టెంబర్ 27( లక్ష్యం న్యూస్)::**

– ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

–చెస్‌ను ప్రతి పాఠశాలలో భాగం చేస్తాం: శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

–అత్యుత్తమమైన ఆటల్లో ఒకటి: మంగళగిరిలోని ఈగల్ ఐజీ ఏకేఈ రవిక్రిష్ణ. ఐపీఎస్

– విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా కొనసాగుతున్న 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు

రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని, రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్పోర్ట్స్ డెస్టినేషన్‌గా మారే విధంగా కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" ఘనంగా కొనసాగుతున్నాయి. ఏడో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ముందుగా మంగళగిరిలోని ఈగల్ ఐజీ ఏకేఈ రవిక్రిష్ణ. ఐపీఎస్‌తో ఒక ఎత్తు వేసి ఆటను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ అన్ని రకాల క్రీడలకు అవసరమైన సదుపాయాలు వేగంగా పెరుగుతున్నాయన్నారు. తద్వారా బడ్డింగ్ స్పోర్ట్స్ ప్లేయర్లకు ఆంధ్రప్రదేశ్ ఒక నిలయంగా మారనుంది" అని వివరించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని చెప్పారు. "ప్రతీ ప్రాంతంలో ఉన్న నేచురల్ టాలెంట్‌ను గుర్తించి, వారికి తగిన శిక్షణ, సదుపాయాలు కల్పించడం మా లక్ష్యమని. చిన్న వయసు నుంచే ప్రతిభావంతులైన ఆటగాళ్లను ఎంపిక చేసి, జాతీయ – అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. అదేవిధంగా క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియంలు, కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తూ, గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను విస్తరించే దిశగా కృషి జరుగుతోందని తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో కేవలం విద్యలోనే కాదు, క్రీడల్లోనూ దేశానికి గుర్తింపు తెచ్చే రాష్ట్రంగా నిలుస్తుంది" అని స్పష్టం చేశారు.

**చెస్‌ను ప్రతి పాఠశాలలో భాగం చేస్తాం: శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు**

ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థులకు సెల్ఫ్ సపోర్టింగ్‌లో భాగంగా కరాటే తరగతులను ఎలా నిర్వహిస్తున్నామో... అలాగే చెస్‌ను కూడా ప్రతి పాఠశాలలో భాగం చేయాలనుకుంటున్నామని శాప్ ( స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. త్వరలోనే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ మరియు స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా ఒక సమగ్ర నిర్ణయం తీసుకుని, క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో ప్రకటించిన ఈ ప్రణాళికలు ఇప్పుడు కార్యరూపం దాల్చే దిశగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా కింద 3% రిజర్వేషన్ కల్పించడం ద్వారా క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం మరింత బలపరిచినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడా రంగాలను సమాంతరంగా అభివృద్ధి పరచే దిశగా పలు ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నదన్నారు. ఈ క్రమంలో క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, శారీరక – మానసిక బలవృద్ధికి, క్రమశిక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. "దశదిశలా క్రీడలను విస్తరింపజేస్తున్నామని, విద్యార్థులు చెస్ వంటి ఆటల ద్వారా మానసిక బలాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. గెలుపు – ఓటములను సమానంగా స్వీకరించే అలవాటు ప్రతి ఒక్కరిలో పెరగాలన్నారు. ఈ అలవాటు చిన్న వయసులోనే రావాలంటే స్కూల్ దశలో నుంచే విద్యార్థులు తప్పనిసరిగా ఒక క్రీడలో పాల్గొనాలన్నారు. అంతేకాకుండా, గ్రామీణ ప్రాంతాల్లోనూ మౌలిక క్రీడా సదుపాయాలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్టేడియంలు, క్రీడా మైదానాలు, అవసరమైన పరికరాలను సమకూర్చి విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. క్రీడల ప్రోత్సాహం, విద్యార్థుల ప్రతిభకు వేదిక కల్పించడం, క్రమశిక్షణతో కూడిన సమాజాన్ని నిర్మించడం – ఈ లక్ష్యాలను సాధించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

**అత్యుత్తమమైన ఆటల్లో ఒకటి: మంగళగిరిలోని ఈగల్ ఐజీ ఏకేఈ రవిక్రిష్ణ. ఐపీఎస్**

చెస్ అనేది మానవ చరిత్రలో అత్యుత్తమమైన ఆటల్లో ఒకటి. ఇది కేవలం వినోదం మాత్రమే కాకుండా, మానసిక శక్తిని పెంచే సాధనమని మంగళగిరిలోని ఈగల్ (ఎలైట్ యాంటీ%–%నార్కోటిక్స్ గ్రూఫ్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ఐజీ ఏకేఈ రవిక్రిష్ణ. ఐపీఎస్ అన్నారు. ప్రతి కదలికలో ఓ ఆలోచన, ప్రతి అడుగులో ఓ వ్యూహం – ఇలాగే చెస్ మనకు ఓపిక, క్రమశిక్షణ, గెలుపు – ఓటములను సమానంగా స్వీకరించే గుణాన్ని నేర్పుతుందన్నారు. భారతదేశం చెస్‌లో ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని సంపాదించిందని, విశ్వనాథన్ ఆనంద్ వంటి లెజెండరీ క్రీడాకారులు దేశానికి గర్వకారణమయ్యారని తెలిపారు. నేటి తరానికి కూడా చెస్ ప్రేరణగా నిలుస్తోందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు చెస్ వంటి ఆటలను ఆడితే మానసిక బలం పెరుగుతుందన్నారు. సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం వస్తాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ స్కూల్ దశలోనే చెస్ వంటి ఒక గేమ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

**62వ జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్ - ఆరో రౌండ్ హైలైట్స్**



ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ – శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

విజ్ఞాన్ యూనివర్శిటీలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్లో ఆరో రౌండ్ తర్వాత పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. పెట్రోలియం స్పోర్ట్స్ ప్రొమోషన్ బోర్డు (%ూూాదీ%)కి చెందిన గ్రాండ్‌మాస్టర్ శశికిరణ్ కృష్ణన్, రైల్వే స్పోర్ట్స్ ప్రొమోషన్ బోర్డు (%=ూాదీ%)కి చెందిన %×వీ% అరోణ్యక్ ఘోష్, మాజీ జాతీయ చాంపియన్ అభిజీత్ గుప్తా (%ూూాదీ%), కేవలం 15 ఏళ్ల %×వీ% ఎలెక్ట్ అజయ్ సంతోష్ పర్వతరెడ్డి (ఉత్తరప్రదేశ్) ు నలుగురు 5 పాయింట్లతో జట్టుగా అగ్రస్థానంలో నిలిచారు. శశి–అరోణ్యక్ మ్యాచ్ డ్రాగా ముగిసింది.అభిజీత్ గుప్తా సిసిలియన్ నాజ్డార్ఫ్ వేరియేషన్‌లో గోవా %×వీ% ఆడి అమేయపై వరుస దాడులు చేసి, అతని కాస్లింగ్‌కి అవకాశం ఇవ్వకుండా ఫ్లాంక్‌లను బలంగా దెబ్బతీశాడు. రాజుకు ఆశ్రయం లేకపోవడంతో అమేయ ఓటమి అంగీకరించాడు.
అజయ్ సంతోష్ పర్వతరెడ్డి పిర్ఛ్ డిఫెన్స్‌లో హర్యానా ఆటగాడు ఆదిత్య ధింగ్రాపై అద్భుత గెలుపు సాధించాడు. 44 మూవ్‌లకు చేరుకున్న ఈ పోరులో, రెండు పాస్డ్ పావన్‌లు విజయం సాధించాయి.
పి ఇనియన్ (తమిళనాడు) రెటీ ఓపెనింగ్‌లో మహారాష్ట్ర ఆటగాడు విరేష్ శరణాథిపై వేగవంతమైన విజయం సాధించాడు. విరేష్ తన మైనర్ పీస్ కదపకపోవడంతో ఆటను 23 మూవ్‌లకే కోల్పోయాడు.
సూర్యశేఖర్ గంగూలీ , రవి తేజ (రైల్వేస్) మ్యాచ్ ఆసక్తికర మలుపులు తిరిగింది. గంగూలీ తప్పిదం కారణంగా గెలుపు రవితేజా చేతుల్లోకి వెళ్లింది. కానీ ఎండ్గేమ్‌ను సరిగా ఆడకపోవడంతో రవితేజా విజయాన్ని చేజార్చుకుని డ్రాకి సరిపెట్టుకున్నాడు.సేతురామన్ ఒడిశా ఆటగాడు శ్రియాంశ్ దాస్పై జయభేరి మోగించాడు. తొలుత వెనుకబడినా, తన పాన్ ప్రమోషన్‌ను అడ్డుకోవడంలో శ్రియాంశ్ గుర్రాన్ని వదలాల్సి రావడంతో సేతు విజయం సాధించాడు.
డీపన్ చక్రవర్తి (RSPB) - లలిత్ బాబు (PSPB) పోరు త్వరగా డ్రాగా ముగిసింది.

**ముఖ్య ఫలితాలు - ఆరో రౌండ్**

శశికిరణ్ కృష్ణన్ (PSPB) 5½ -% డ్రా - 5½% అరోణ్యక్ ఘోష్ (RSPB) సూర్య శేఖర్ గంగూలీ (PSPB) 5 - డ్రా – 5 రవి తేజ ఎస్. (%ూూా)

ఆడి అమేయ (గోవా) 5 – ఓటమి – 5 అభిజీత్ గుప్తా (%PSPB)

%డీపన్ చక్రవర్తి జె. (%RSPB) 5 -% డ్రా – 5 లలిత్ బాబు ఎం.ఆర్. (%AP)

ఆదిత్య ధింగ్రా (హర్యానా) 5 – ఓటమి – 5 అజయ్ సంతోష్ పర్వతరెడ్డి (%UP)

విరేష్ శరణాథి (మహారాష్ట్ర) 4½ - z³$T %- 4½% ఇనియన్ పి (%TN)

శ్రియాంశ్ దాస్ (ఒడిశా) 4½ - ఓటమి %- 4½% సేతురామన్ (PSPB)

దీప్ సెంగుప్తా (%ూూాదీ) 4 –% గెలుపు %– 4% నవల్గుండ్ నిరంజన్ (కర్ణాటక)

హర్ష్ సురేష్ (%ుచీ) 4 –% గెలుపు %– 4% రాహుల్ సంగ్మా (%=ూాదీ)ఇతర గేమ్‌లు ఎక్కువగా డ్రా ఫలితానికే దారితీశాయి.

# కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ గారి సేవలు స్ఫూర్తిదాయకం

**గుంటూరు సెప్టెంబర్ 27( లక్ష్యం న్యూస్ )::**
- ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ఆలోచించాలి
- కూటమి ప్రభుత్వంపై ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి
- ఇప్పటికే ఎన్నో నష్టపోయాం
- ఇక ఎదురుచూసేందుకు సిద్ధంగా లేము
- ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి
- కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ గారికి కు నివాళులర్పించిన ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, ఇతర నాయకులు





రెవెన్యూ శాఖకు తోట సుధాకర్ ప్రసాద్ సేవలు చిరస్మరణీయమని ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రావు అన్నారు. దివంగత ఉద్యోగ సంఘాల నేత కామ్రేడ్ శ్రీ తోట సుధాకర్ ప్రసాద్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక రెవెన్యూ భవన్ లో ఘనంగా నివాళులర్పించారు. ఆయన జీవిత చరిత పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే పరమావధిగా కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ గారు కృషి చేశారని తెలిపారు. ఉద్యోగులకు,పెన్షర్లకు చెల్లించాల్సిన బకాయిల వివరాలు పేస్లిప్పులో వచ్చేలా చూడాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా కనీసం పీఆర్సీ కమిషన్ నియమించ లేదని, దీనిపై ఉద్యోగులు అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కనీసం డీఏలు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఐఆర్ గురించి ఆలోచించాలని కోరారు. తెలంగాణలో రెండేళ్లుగా ఐఆర్ తీసుకుంటున్నారని తెలిపారు. పీఆర్సీ ఆలస్యంతో ప్రతి ఉద్యోగి సంవత్సరానికి లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు నష్టపోతున్నారన్నారు. మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైరెజన్ చేయాలని కోరారు. రూ.10 వేలలోపు పెన్షన్ పొందుతున్న వారికి ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డులు అందించాలన్నారు. మేనిఫోస్టే మేరకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. ఉద్యోగుల వైద్యానికి పనికి రాని హెల్త్ కార్డులు ఎందుకని ప్రశ్నించారు. మహిళా ఉద్యోగినులకు కూడా 2 ఏళ్ల చైల్డ్ కేర్ లీవు ఇవ్వాలని కోరారు. జెడ్పీలో టీచర్ల కుటుంబ సభ్యులకు, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఆర్టీసీలో ఆరేళ్లుగా నిలిచిపోయిన పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని విన్నవించారు. ఉద్యోగులే ప్రభుత్వానికి ఆయువుపట్టు అని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ షేక్ ఇస్మాయిల్ గారు, జిల్లా రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ గారు %ఁ% కార్యదర్శి రామకృష్ణ గారు పంచాయతీ రాజ్ ఇంజనీర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు %ఁ% జిల్లా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ సంగీతరావు గారు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుపమ గారు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ గారు, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావుగారు, గ్రామసహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య గారు మరియు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది ఇతర ఉద్యోగులు హాజరయ్యారు.

# త్వరలో ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభం

**అమరావతి సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్ )::**
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- వంద మంది బీసీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్
- ఏటా డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం
-డీఎస్సీకి కూడా ఉచిత కోచింగ్ అందజేస్తాం : మంత్రి సవిత
- మంత్రి సవితను సత్కరించిన స్టడీ సర్కిల్ ఉద్యోగులు





అమరావతి :
బీసీ స్టడీ సర్కిల్ ద్వారా త్వరలో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో మంత్రి సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వచ్చినందుకు గానూ మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత తొలి విడతగా 83 మందికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందజేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు మరో బ్యాచ్ కు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ బ్యాచ్ లో వంద మంది వరకూ ఉంటారని తెలిపారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ప్రభుత్వం ఏటా డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయించిందని, బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత కోచింగ్ కూడా అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో 270 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపిక కావడానికి కృషి బీసీ స్టడీ సర్కిల్ సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి సవితకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ ధనలక్ష్మీదేవిగా దర్శనం ఇచ్చిన వాసవీమాత

## -రూ. 20 లక్షల నూతన కరెన్సీతో అమ్మవారికి అలంకరణ

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
స్థానిక శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని శనివారం నాడు శ్రీ ధనలక్ష్మీదేవిగా అలంకరణ గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ఆవరణలోని గణపతి, పరమేశ్వరుడు, వాసవీ మాతా మూల విరాట్లకు ఆలయ కమిటీ వారు రూ. 20 లక్షల నూతన కరెన్సీతో అలంకరణ గావించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వాసవీ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పలువురు దంపతులు కుంకుమ పూజలో పాల్గొన్నారు. శ్రీషిర్డిసాయిబాబావారి ఆలయంలో అమ్మవారిని శ్రీ ధనలక్ష్మీదేవిగా అలంకరణ గావించారు. శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో అమ్మవారిని శ్రీ లలితాదేవిగా అలంకరణ గావించారు. శ్రీ కోదండ రామాలయంలో మహిళలు బతకమ్మలను ఏర్పాటు చేసి ఆట, పాటలతో అలరించారు. పలు వీధులలో మహిళలు రహదారిపైన బతకమ్మలను ఏర్పాటు చేసి ఆట, పాటలతో ఉత్సవాలను నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ, తీర్థ ప్రసాదాల పంపిణి కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి దేవాలయంలో పూజ కార్యక్రమాలను అమ్మవారి అలంకరణను అర్చకులు బత్తెనపాటి శ్రీనివాసశర్మ, వాసవీదత్తు, కొండవీటి రాఘవాచార్యులు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ వాసవీ అమ్మవారి దేవస్థాన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు భవనాశి వెంకటేశ్వర్లు, సన్నిధి హనుమంతురావు, సభ్యులు కూనిశెట్టి చినవెంకటేశ్వర్లు, తుమ్మేపల్లి అంకేశ్వరరావు, రంగా జనార్ధనరావు, మారం సత్యనారాయణ, పోలూరి సత్యనారాయణ, తిరివీధుల వెంకటనాగేశ్వరరావు, చిన్ని చంద్రశేఖరరావు, కొత్త శ్రీదేవి, పరిటాల ధనలక్ష్మీ, మేడా వెంకటలక్ష్మి చిన్ని ఆదిలక్ష్మి, కొత్తమాసు వీరాంజనేయులు,



ధనలక్ష్మీదేవిగా వాసవీమాత

భాస్కరరావు, రాచమడుగు వెంకటేశ్వర్లు, చిన్ని సత్యనారాయణ, విడేల సుందరరావు, చిల్లంచర్ల సత్యనారాయణ, భవవారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ఉత్సవాలను పర్యవేక్షించారు.

# సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం. సామాన్యుల పై తగ్గనున్న పన్ను భారం

## - మున్సిపల్ ఛైర్మన్ రఫాని

**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 లక్ష్యం న్యూస్**
మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సవరించిన జీఎస్టీ ద్వారా సామాన్యులపై భారం తగ్గించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సామాన్యులపై పన్ను భారం పడుతూనే ఉంది. సవరించిన జిఎస్టి విధానాల వల్ల ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటు అనేక రకమైన వస్తువుల పై ధరలు తగ్గాయి దీనివలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. వినియోగదారులకు సరుకులు, సేవల అసలు ధర ం పన్ను అనే తేడా స్పష్టంగా తెలుస్తుంది. ముందుగా ఒకే వస్తువుపై దశలవారీగా పన్నులు వేసేవారు (ఉత్పత్తి, హెూల్‌సేల్, రీటైల్ స్థాయిల్లో) జీఎస్టీలో ఆ డబుల్ టాక్సేషన్ తొలగిపోవడంతో వస్తువుల ధరలు తగ్గాయి. ఫలితంగా వినియోగదారుడు సరుకులు తక్కువ ధరకు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఈ జీఎస్టీ గురించి ప్రజలకు ధరల్లో వచ్చిన మార్పుల గురించి ప్రతి షాపులో అమలుపరుస్తున్న జిఎస్టి వివరములను ఆయా షాపుల ముందు ధరలను ప్రదర్శించేలా చర్యలు తీసుకునేలా శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు తో చర్చించి అమలుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ పి. శ్రీహరి బాబు , డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ జిఎస్టి సుజాత , ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న షైక్ ఖాసీంబుడేను సన్మానించిన బిజెపి నాయకులు



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 లక్ష్యం న్యూస్**
వ్యాయామ ఉపాధ్యాయులు షైక్ ఖాసీం బుడే గతంలో నియోజకవర్గానికి చెందినటువంటి ఎన్నో ప్రభుత్వ పాఠశాలల లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసి ప్రస్తుతం శారద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షైక్ ఖాసీం బుడేకు టీచర్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్, డీఈవో, ఎస్పీల ఆధ్వర్యంలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా అవార్డును ఇచ్చి సత్కరించారు. ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు వచ్చినందుకు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో షైక్ ఖాసీం బుడే మాస్టర్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోట పవన్ కుమార్ గాంధీ కార్యదర్శి సింగిరేసు పోలయ్య పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు పల్నాడు జిల్లా కార్యదర్శి గట్ట హేమ కుమార్ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులుగుజ్జు మహేష్ బిజెపి నాయకులు మాచార్ల శ్రీనివాసరావు బండారు నాగరాజు ఉప్పల భాస్కరరావు బందెల శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# శ్రీ మహా చండీ దేవిగా దర్శనం

## ఇవ్వనున్న కనకదుర్గమ్మ వారు



**ఇంద్రకీలాద్రి,లక్ష్యం న్యూస్**
శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ దసరా మహెూత్సవాలలో ఏడవ రోజు ఆదివారం,కనకదుర్గ అమ్మవారు శ్రీ మహా చండీ దేవి గా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. దేవతల కార్యసిద్ధి, దుష్ట శిక్షణ శిక్ష రక్షణ కొరకు మహాలక్ష్మి, మహంకాళీ, మహా సరస్వతి త్రిశక్తి స్వరూపిణిగా స్త్రీ మహా చండీ అమ్మవారు ఉద్భవించారు. శ్రీ చండీ అమ్మవారి లో అనేకమంది దేవతలు కొలువై ఉన్నారు. శ్రీ మహా చండీ అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లే. శ్రీ అమ్మవారి అనుగ్రహం వలన విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారటం, శ్రీ మహా చండీ దేవి ఆరాధన వల్ల భక్తులు సంకల్పాలు నెరవేరి విజయం సాధిస్తారు.

# కనక మహాలక్ష్మి దేవస్థానం నుంచి అమ్మవారికి

## పట్టు వస్త్రాలు, సారె సమర్పణ



**ఇంద్రకీలాద్రి, లక్ష్మి న్యూస్**
దసరా నవరాత్రులలో ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారికి విశాఖపట్నంలో కొలువై ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానం తరపున దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కె. శోభారాణి పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఒక ఆలయం నుంచి మరొక ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించే ఈ సత్సాంప్రదాయం కొనసాగాలని చెప్పారు. ఇంద్రకీలాద్రి భక్త జనసంద్రంగా మారినా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్న అధికార యంత్రాంగాన్ని అభినందించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానానికి సారా సమర్పించడానికి విచ్చేసిన విశాఖ కనకమాలక్ష్మి దేవస్థానం ఆలయ కార్య నిర్వహణ అధికారి,సిబ్బందిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వారికి అమ్మవారి దర్శనం కల్పించి అమ్మవారి తీర్థ, ప్రసాదాలు చిత్రపటాన్ని అందజేశారు.

# ఇంద్రకీలాద్రి పై శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం లో ఉన్న దుర్గమ్మ ను దర్శించుకున్న ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలక్రుష్ణ



**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్**
బాలక్రుష్ణకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన దుర్గగుడి అధికారులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన హీరో బాలక్రుష్ణ ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలక్రుష్ణ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉంది దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నా తండోపతండాలుగా అమ్మవారి ఆశీర్వాదం కోసం కఠోర దీక్షతో వస్తున్నారు అమ్మవారి ద్రుష్టిలో అందరూ ఒక్కటే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి దసరా ఏర్పాట్లు బాగున్నాయి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు సామాన్య భక్తులకు సజావుగా దర్శనం అయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO